THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

[Part II—Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT.

Thirty-second day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 27th February, 1958.

The House met at Two of the Clock.

[Mr. Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS.

(See Part I)

Leave of Absence to Sri A. Laxminaidu, M.L.A.

Sri R. B. Ramakrishna Raju (Vadamalapeta): I beg to move.

"That under Rule 265 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri A. Laxmi Naidu, Member, Andhra Pradesh Legislative Assembly for the present meeting of the Assembly as he is ill."

గౌరవ సభ్యులు శ్రీ లక్ష్మినాయుడుగారు అస్వస్థతగా ఉన్నారు. విధి లేక యీ సమావేశానికి రావడానికి సాధ్యం కాకుండా ఉన్నది. కాబట్టి సభవారు దయయుంచి, వారి గైరుహాజరును మన్నించాలని ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker: the question is :

"That under Rule 265 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri A. Laxmi Naidu, Member, Andhra Pradesh Legislative Assembly for the present meeting of the Assembly as he is ill."

The motion was adopted.

Business of the House.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (సత్తెనపల్లి) :—అధ్యక్షా, బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరువాత General discussion ప్రారంభించేలోపుగా . . . ఈ మధ్య కాలంలో . . . అసెంబ్లీ పని చేయడం అనేది Precedent కాదు. ఇది మాకు అంగీకారం కాదు. ఇట్లా జరిగినట్లయితే యిక ముందు ఇదే Precedent అవుతుంది. అందుచేత దానిని Protest చేస్తూ మా Independent Group వారము 5 నిమిషాలు walk-out చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

(Members of the Independent group then left the House.)

మిస్టర్ స్పీకర్.— Permission యివ్వబడినది. (స్వతంత్రసభ్యులు walk-out చేసిరి)

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్—జనరల్) :—అధ్యక్షా, HACA విషయమై నేను half-an our discucsion కావాలని కోరినాను. ఆ కాగితం మీదగ్గరకు వచ్చినదా?

మిస్టర్ స్పీకర్:— బడ్జెట్ పై చర్చల సందర్భంలో మీకు కావలసినంత అవకాశం ఉన్నది. అప్పుడు అందరూ discuss చేయవచ్చు. అందువల్ల ఇప్పుడు దీనికి ప్రత్యేకంగా అరగంట చర్చకు అవకాశం అక్కర లేదు..

శ్రీ పి. రామాచార్లు (ధర్మవరం—జనరల్):—అధ్యక్షా, అనంతపురం జిల్లాలో దారుణమైన బస్సు ప్రమాదం సంభవించినదని, 64 మంది చనిపోయారని కొన్ని పత్రికలలోనూ, 34 మంది చనిపోయా యారని కొన్ని పత్రికలలోనూ వార్తలు వస్తున్నాయి. ఇది చాలా ఆందోళన కరమైన విషయం. దీని విషయమై ప్రభుత్వానికి ఏమైనా information వస్తే, వాస్తవపరిస్థితి మాకు తెలియ జేయవలెనని కోరుతున్నాను.

రెవిన్యూ మంత్రి (శ్రీ కె. వెంకటరావు) :—అధ్యక్షా, హోం శాఖ మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు కూడా ఇప్పుడు పట్టణంలో లేరు. దీనికి సంబంధించిన కాగితాలు వారివద్దకే వస్తాయి. వారు బహుశా రేపు వస్తారనుకొంటాను. వచ్చిన తరువాత రేపో, ఎప్పుడో దాని గురించి సంజాయిషీ చెప్పడానికి ఏమి అభ్యంతరంలేదు.

మిస్టర్‌స్పీకర్:— ఈ విషయం 1వ తేదీకి వాయిదా వేయడమైనది.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు (సిద్దిపేట).—పాయింట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ సర్, 10 నెలల క్రిందట మన అసెంబ్లీ రూల్సు కమిటీ వేశారు. రూల్సు తయారు చేయడం పూర్తి అయినదా ?, కాలేదా ?

మిస్టర్ స్పీకర్:— Rules కు amendments చేయడం పూర్తి అయినది. కాని మళ్లీ రెండు కొత్త విషయాలు వచ్చాయి. అవి, ఒకటి తెలంగాణా రీజినల్ కమిటీ , రెండు లెజిస్లేటివ్ కౌన్సిల్ స్థాపన. యీ రెండింటిని బట్టి అందులో కొన్ని రూల్సు మార్చటము, చేర్చటము ఉంటుంది. అందువల్ల, ముఖ్య మంత్రిగారిని సంప్రదించి, అవసరమైతే యింకా ఒకరిద్దరు తెలంగాణా సభ్యులను

ఆ కమిటీలో చేర్చి ఈ విషయాలన్నీ ఆ కమిటీకి మళ్లీ పంపించి final గా యీ బడ్జెట్ మీటింగులో, లేక మే నెల సమావేశంలోనో శాసన సభ ముందుకు తీసుకువస్తాము

శ్రీ పి. వి రాజేశ్వరరావు.—తెలంగాణా రీజినల్ కమిటీ రూల్సు వారే తయారు చేసుకొంటారు. ఇప్పుడు ఈ రూల్సు ను దీనికొరకు ఆపడం ఎందుకు ?

మిస్టర్ స్పీకర్.—తెలంగాణా రీజినల్ కమిటీకి పంపించడం ఎట్లా, మళ్లీ తెప్పించడం ఎట్లాగా, ఎట్లా చర్చించాలి — — ఈ విషయాలన్నీ కూడా అందులో ఉండాలి. అట్లా పంపించిన తరువాత వారి రూల్సు వేరు. అసలు ఆ కమిటీకి పంపించడం, మళ్లీ తెప్పించడం, చర్చించడం . . . వీటికి సంబంధించిన రూల్సు అందులో ఉండి తీరాలి. అసలు ఇది తల్లి సంస్థ, అది దీనిలోని ఒక భాగం.

శ్రీ బి. కేశవరెడ్డి (ఘన్పూరు):—తెలంగాణ రీజినల్ కమిటీ విషయమై ఏ, యే రూల్సు పొందు పరచాలో, తెలంగాణా రీజినల్ కమిటీయొక్క ఆర్డరులోనే పొందుపరచబడినది కాబట్టి, దానికొరకు ప్రత్యేకంగా time అవసరం లేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్.—రీజినల్ కమిటీ వ్యవహారం వేరు. నేనూ, ముఖ్యమంత్రిగారు ఆ కమిటీ లో సభ్యులము కాము. తక్కువ తెలంగాణా మంత్రులు, సభ్యులు అందులో ఉంటారు. ఆ విషయం నేను మాట్లాడడంలేదు. ఆర్డరును బట్టి ఆ కమిటీకి ఏ బిల్లులు పంపాలి, ఏ యే పరిస్థితులలో పంపాలి, మళ్లీ అవి ఎప్పుడు రావాలి, వచ్చిన తరువాత ఏమి చేయాలి అనే విషయాలన్నీ యిందులో చేర్చాలి. అట్లాగే కౌన్సిల్‌కు బిల్లులు పంపడం, కౌన్సిల్‌నుంచి బిల్లు వస్తే ఎట్లా, ఒకవేళ వారు అంగీకరించక పోతే ఎట్లా . . . . .ఏమి చేయాలి ఈ విషయాలన్ని ఉంటాయి. ఇప్పుడు మనకు కౌన్సిల్ లేదు. కనుకఅన్నీ పోయి నాయి. ఇప్పుడు మదరాసు, బొంబే, మొదలైన చోట్ల ఉన్నాయి. ఈ రెండు విషయాలూ ఆ రూల్సులో చేర్చాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):— ముందు ఈ రూల్సును ఆమోదించితే, తరువాత దాంట్లో చేర్చ దలచుకొన్నా, యితర సంగతులను కూడా చేర్చవచ్చు. కాబట్టి ముందుగా ఈ రూల్సును ఆమోదిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్.—వాటిని ఆమోదించక ముందే ఈ రెండు విషయాలూ వచ్చాయికాబటి రెండూ కలిపి మే నెలలో జరిగే సమావేశంలో సభవారి ఆమోదానికి తీసుకువస్తాము

శ్రీ పి. వి. రాజేశ్వరరావు:—Regional Committee సమావేశాన్ని ఎవరు Convene చేస్తారు ?

మిస్టర్ స్పీకర్:—ఆ విషయం నాకు తెలియదు; నేను మాత్రం అందులో సభ్యుడను కాను.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు—జనరల్):—ఆంధ్ర ప్రాంతం వారెవ్వరూ సభ్యులు కాదు. అయితే, ఆ సమావేశాన్ని Convene చేసేబాధ్యత మన అసెంబ్లీ సెక్రెటరీగారిమీద ఉన్నదా? స్పీకరుగారిమీద ఉన్నదా? ముఖ్య మంత్రిగారిమీద ఉన్నదా? ఆ ఆర్డర్లు మా దగ్గరకు రాలేదు. మీ ఒక్కరికే వచ్చింది, మీరు చదివినారు. అందువల్ల దానిని Convene చేసేబాధ్యత మన సెక్రెటరీగారి మీద ఉన్నదో,

స్పీకరుగారి మీద ఉన్నదో, ముఖ్య మంత్రిగారి మీద ఉన్నదో, లేక గవర్నరుగారి మీద ఉన్నదో, అనే విషయం మాకు తెలియడం లేదు. ఆ ఆర్డరులో 1st February నుంచి అమలులోనికి వస్తుంది అని ఉన్నది. ఇప్పటికి ఒక నెల గడచిపోయున్నా, ఆ విషయమై ఎవ్వరూ పట్టించుకోవడంలేదు కాబట్టి దానిని ఆలోచించేందుకు ఇక్కడ ఎవరైనా ఉన్నారా; లేక మళ్లీ ప్రెసిడెంటుగారే ఆలోచించాలా ?

మిస్టర్ స్పీకర్:—ఈ విషయమై సంప్రదింపులు జరిపే నిమిత్తం ఒక రోజున తెలంగాణా మంత్రులను సమావేశపరచవలసినదని నేను మన అసెంబ్లీ సెక్రటరీగారిని అడుగుతాను. స్పీకరు, ముఖ్య మంత్రి ఒక్కొక్కప్పుడు తెలంగాణా వారు ఉంటారేమో అనే దృష్టిలో వీరిద్దరిని అందులో సభ్యులుగా ఉండకూడదన్నారు కనుక తెలంగాణావారైనా, ఆంధ్ర వారైనా ముఖ్యమంత్రిగారు, స్పీకరుగారు/ మాత్రం అందులో ఉండకూడదు తక్కువ తెలంగాణా వారంతా ఉంటారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—మన సమావేశాన్ని ముందుగా గవర్నరుగారు పిలిచినట్లు రీజినల్ కమిటీ సమావేశాన్ని ఎవరు పిలుస్తారు ?

శ్రీ కె. వెంకటరావు:—ఇప్పుడు ప్రచురించబడిన Orderలో ఈ విషయంగురించి Clearగా లేదు. ఇప్పుడు పరిశీలిస్తున్నారు, కొద్ది రోజులలో పిలిపించం జరుగుతుంది. ఇప్పుడుజరిగేది లెజిస్లేటివ్ అసెంబ్లీ రూల్సు గురించిచర్చ. రీజినల్ కమిటీ గురించి ఏమిచేయాలనే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri Pillalamarri Venkateswarlu : Secretary has no right till now.

శ్రీ కె. వెంకటరావు:—దీనివల్ల ప్రపంచం ఆగిపోయే ప్రమాదమేమీలేదు అయినా, దీనిని గురించిన చర్యలు తీసుకుంటున్నారు. అన్నింటికెనే యిదికూడా ఆచరణలోనికి వస్తుంది. కాబట్టి యిప్పుడు అంత ఆదుర్దా పడవలసిన అవసరంలేదు.

శ్రీ బి. కేశవరెడ్డి:—రీజినల్ కమిటీ తెలంగాణా ప్రజల విషయమై ప్రాముఖ్యం వహిస్తుందని ప్రభుత్వం గుర్తించాలి. ఇప్పటికైనా గుర్తిస్తుందని ఆశిస్తున్నాము. ఆదుర్దపడనక్కరలేదని చెప్పడంచాలా పొరపాటు అనుకుంటాను.

శ్రీ కె. వెంకటరావు:—ఏమీ పొరపాటు లేదు. అన్ని సవ్యంగా జరగాలి. లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఆర్డరు వచ్చి 10 నెలలు అయినది. అది యింకా జూన్, జూలై నెలల దాకా అమలులోనికి రాదు. అయినప్పటికి , దానిని అంగీకరించే రూల్సును issue చేశారు. ఇండియా గవర్నమెంటునుంచి ఆర్డరు వచ్చింది. చర్య తీసుకుంటారు. కాని, వ్యక్తిగతాభిప్రాయాన్ని తీసుకువచ్చి తెలంగాణామీద, మంత్రి వర్గం మీద , దేశంమీదా రుద్దవలసిన అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్:—ఏదిఏమైనా తెలంగాణా మంత్రులు ఆ కమిటీలో సభ్యులు,కనుక తగిన చర్యలు తీసుకోవచ్చును, మిగిలిన అందరూ సలహాలు యివ్వవచ్చును. కాని, ఇది తక్కిన మంత్రులకు సంబంధించినది కాదు.

శ్రీ బి. కేశవరెడ్డి:—అది ప్రారంభించబడేవరకు ప్రభుత్వం మీద బాధ్యత ఉన్నది. దానిని

గవర్నరుగారు పిలవాలి. గవర్నర్‌గారికి ప్రభుత్వం advice యివ్వాలి. ప్రత్యేకంగా తెలంగాణామంత్రుల మీదనే బాధ్యత ఉండదని గమనించాలి.

Draft Amendment to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957 —

Sri K. Venkata Rao :- I beg to move .

"That the draft amendments to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957 (Andhra Pradesh Act XIV of 1957) which it is proposed to make in exercise of the powers conferred by sub-section (1) of Section 5 of the said Act, be approved. The amendment hereby made shall come into force with effect from the Fasli year commencing on the first day of July 1958".

Draft Amendment.

In the Schedule to the said Act; after entry 10, the following entries shall be added, namely .—

Crop.	*Rate of Special Assessment.*
'11. Betel vine	Rs. 5/- per acre.
12. Onions	Rs. 5/- per acre.

Mr. Speaker :— Motion moved :

శ్రీ కె. వెంకటరావు.—అధ్యక్షా, ఇప్పుడు సభవారిముందర చాలా విషయాలున్నాయి. రేపు సాయంత్రం లోపల ఎన్నింటిని పూర్తిచేస్తారో తెలియదు. ఇవన్నీ చాలా వరకు formal things అందువేత త్వరగానే పూర్తి చేస్తారని అనుకొంటున్నాను, చేయాలని కోరుతున్నాను.

ఇవి మొన్ననే ప్రవేశ పెడదామనుకొన్నాను, కాని మీ ఆర్డరువల్ల కొంత ఆలస్యం అయినది. ఇది చాలా చిన్న విషయం . ఈ నాడు యీ రెండు పదార్థాల మీద Sales Tax ను రద్దు చేస్తున్నాము. అనేక చోట్ల అమ్మకం జరిగినప్పుడల్లా దీని క్రింద 2 నయాపైసలు పుచ్చుకోవచ్చును. ఇప్పుడు చేసిన మార్పువల్ల అట్టి అధికారం తగ్గుతుంది.

Betel vine అంటే తమల పాకులమీద ఎకరానికి 6,357 రూపాయల ఆదాయము వస్తుందని ప్రభుత్వం అంచనా. ఉల్లి పాయలు వేస్తే ఒక ఎకరానికి 600 రూపాయలపైచిలుకు వస్తుందని ప్రభుత్వం అంచనా. సేల్సు టాక్సు తీసేసి క్రొత్తగా ఎకరానికి 5 రూపాయలు వేయగా ఒక రూపాయి gross produce మీద నయాపైసలో 12వ వంతు పడుతుంది. ఇది వరకు point

Draft Amendment to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957.

మీద 2 నయాపైసలుండేది. ఈ 5 రూపాయల చొప్పున వచ్చేఆదాయం లెక్క వేయగా రూపాయకు 1/12 నయాపైస పడుతుంది. అలాగే ఉల్లిపాయల మీద 5/6 నయాపైస చొప్పునపడుతుంది. ఇదీ వున్న పరిస్థితి. Betel vine క్రింద ఆంధ్రలో 5,423 ఎకరాలు, తెలంగాణాలో 369 ఎకరాలు, మొత్తం 5,792 ఎకరాలు వున్నాయి. ఉల్లిపాయల క్రింద పాత ఆంధ్ర ప్రాంతంలో 28,900 ఎకరాలో తెలంగాణాలో 16,600 ఎకరాలు, మొత్తం 45,500 ఎకరాలు వున్నాయి. ఈ మార్పువల్ల కొన్ని కష్టాలు తగ్గాయిగాని ఎక్కువ కావు. ఇది చాలా nominal levy. 1/12 Naya Paisa per rupee ఒక చోట, 5/6 Naya Paisa ఒకచోట ఇది వినియోగదారులకు ఎక్కువ ఉపయోగకరంగా వుంటుందనే కారణం చేత తీసుకురాబడింది. అందువల్ల యీ రూలుని సభవారు అమోదించవలసినదని కోరుతున్నాను.

శ్రీ కె. యల్. నరసింహారావు:—ఒక వివరణ అడుగుతున్నాను. ఇది వరకు చట్టంలో 10 items వుండేవి. వాటిలో 10 సెంట్లను మినహాయిస్తూ క్రింద ఒక వివరణ వుంది. అది దీనికి వర్తిస్తుందా అనేది ఒకసమస్య వర్తించదని మేము అనుమాన పడుతున్నాము. అదికొంచెం చదివి వినిపించాలి

శ్రీ కె. వెంకటరావు.— అనువర్తిస్తుంది, ఆ పని పదార్థాల క్రింద యీ రెండు చేర్చడంవల్ల 10 సెంట్లు మినహాయింపు మొత్తం పన్నెండు పదార్థాలకు వర్తిస్తుంది. అనుమానం లేదు.

శ్రీ కె. యల్. నరసింహారావు:— Betel vine అంటే తమలపాకులు, ద్రాక్ష అని మాకిచ్చిన తెలుగు నవరణలలో వుంది. Betel vine అంటే అర్థం అదేనా ?

శ్రీ కె. వెంకటరావు:—అందుకనే అప్పుడప్పుడు తెలుగుఅంటే భయపడతాను. Betel vine అంటే తమలపాకుల తీగ.

Sri Pillalamarri Venkateswarlu : I want one more clarification Sir. Betel vine మీద 6,355 రూపాయలు ఆదాయం వస్తుందని మంత్రి గారన్నారు. ఇది నికరాదాయమా ? gross ఆదాయమా ?

శ్రీ కె. వెంకటరావు:— నేను ఉపయోగించిన పదమే "gross" అని. నికరమని చెప్పలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అయితే నికరాదాయం ఎంత వస్తుందో చెప్పగలరా ?

శ్రీ కె వెంకటరావు:—వారు వేసుకునే తమలపాకుల మీద నన్నడిగితే యెలా చెప్పడం? అదిఅనేక పరిస్థితులను బట్టి మారుతూ వుంటుంది కిళ్లీ కడితే ఒకటి, మీటా కిళ్లీకడితే ఒకటి; ఖారా కిళ్లీకడితే ఒకటి; జర్దా కిళ్లీ కడితే ఒకటి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—కిళ్లీల విషయం కాదు. ఇది వేసేటప్పటికి రైతుకి ఎంత ఖర్చవుతుంది ?

Draft Amendment to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957.

శ్రీ కె. వెంకటరావు.—రైతుకు వచ్చే ఆదాయం price మీద ఆధారపడి వుంటుంది. ఇదివరకు multi-point క్రింద ప్రతి purchasకు రెండునయాపైసలు పడేది. అదిపోయి 1/16 నయాపైసకు తగ్గుతుంది. ఇప్పుడున్న పన్నుకంటే తక్కువేవస్తుంది కాని ఎక్కువ రాదనేసంగతి వాళ్ల దృష్టికి తీసుకు రాదలచాను.

Sri Pillalamarri Venkateswarlu : Sir, I beg to move.

Substitute the words and figures 'Re. 1 per acre' for the words and figures "Rs. 5 per acre."

Mr. Speaker : Motion moved

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—అధ్యక్షా, ఇదివరకునుంచీ ఉల్లిపాయల మీద పన్ను వేయవద్దని ఆందోళన చేస్తూ వచ్చాము. దానిని దృష్టిలో పెట్టుకుని ఒక విధంగా Concede చేశారు. Sales Tax నుంచి మినహాయించి మళ్లా 5/6 నయాపైసలు తీసుకువచ్చారు. అయితే మంత్రిగారు gross income మీద లెక్కలు చెప్పారు. Net income మీద ఎంతవుతుందో చూడవలసిన అవసరం వుంది. అంతే కాకుండ ఎక్కువ ఆదాయము వచ్చే betel vine మీద 1/12 నయాపైస నేపి తక్కువ ఆదాయం వచ్చే ఉల్లిపాయల మీద 5/6 నయాపైస వేశారు ఎందుకావిధంగా వేశారో అర్థం కావడంలేదు. ఈ discrepancyని గమనించి ఉల్లిపాయలమీద పన్ను తీసివేయకపోయినా, కనీసం తగ్గించాలని సూచిస్తున్నాను

శ్రీ కె. వెంకటరావు.—గౌరవసభ్యులనే కాకుండా యువతల ప్రభుత్వ పక్షంలో వున్నవారికీ ఉల్లిపాయల మీద ప్రేమవుంది. అందరూ తినేది కనుక. తమిల పాకులను కూడా అందరమువేసుకుంటాము. (అయితే నేను కాదు) రెండూ కూడా కొంచెం కష్టమే. వారు ఆలోచించవలసినది యేమిటంటే—ప్రభుత్వాదాయము మొత్తము మీద పోగొట్టుకోడానికి వీలులేకనే కద ఉల్లిపాయల మీద 'తీసివేయము' అన్నాము. 10 వేల రూపాయలమీద exemption ఉంది. 20,000 రూపాయల పైన వన్నుందని Sales Tax Act లో అప్పుడు ఒక concession ఇచ్చాము. ఇప్పుడు ఇంకో concession వస్తుంది. తరువాత ఇంకా చూద్దాం. ఒక్కొక్క మాటు ఒక మెట్టు దిగి వస్తున్నది. ఉల్లిపాయలు, తమల పాకుల క్రిందవున్న Icreage చాలా స్వల్పం. అవి పండించే వారిలో బీదవారుండరు. బీదవారు సొంతంగా పండించి తినదలచుకుంటే 10 సెంట్లపై తగ్గించాము. రెండుఎకరాల తమలపాకుల తోట వేస్తే జీవితం అంతా గడచిపోతుంది. అందుచేత ఉల్లిపాయల మీద చాలా తక్కువలోనే పడింది. వీశకు 1/2 పైస గాని, 1/4 పైసగాని పడుతుందనుకోను. మనం ఇంకా dificit లో వున్నాం. ఇది కొంచెము పన్నే కాబట్టి దీనిని pass చేయవలసినదని కోరుతున్నాను.

Mr. Speaker : The question is :

Substitute the words and figures "Re 1/- per acre, for the words and figures "Rs. 5 per acre."

Draft Amendment to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957.

The motion was negatived."

Sri Baswa Maniah (Andole) : Sir, I beg to move.

'Substitute the words and figures '50 N. p. per acre, for the words and figures 'Rs. 5 per acre.'

Mr. Speaker:- Motion moved·

శ్రీ బసవ మానయ్య:—అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇదివరకు ఆంధ్ర ప్రదేశ్ కమర్షియల్ క్రాప్స్ అసెస్‌మెంటు యాక్టులో 10 పంటలకు పన్నువేసినా అప్పుడు మరచినారు కాబోలు—మరల రెండు పంటలపై పన్ను వేయాలని సవరణ తీసుకువచ్చారు.

శ్రీ కె. వెంకటరావు:—రెండింటిమీదా ఇదివరకే పన్నుంది. Sales Tax రూపంలో వున్న దానిని తగ్గించి దీనిలోకి మారుస్తున్నాం తప్ప క్రొత్త పన్ను వేసేది ఏమీలేదు

శ్రీ బసవ మానయ్య:—ఉల్లిపాయలు ముఖ్యంగా బీదలు రోజూ కూరగాయలకు బదులు వాడుకునేవి. గోబీ మొదలైన మాదిరిగా పెద్దవారు వాడుకునేటటువంటివి కాదు. ఉల్లిపాయలు బీదవారు వాడుకునే శాకము. దానిపై వేసినపన్నులు ఎక్కువ కనుక దానిని తీసివేయడానికి ప్రభుత్వం ఒప్పుకోక పోయినా తుదకు ఈ 50 నయాపైసలకైనా ఒప్పుకోవాలని ఈ సవరణ తేబడింది నిన్న మన గౌరవనీయులైన శ్రీ గోపాలరెడ్డిగారు "మేము ఏ విధమైన క్రొత్త పన్నువేయడం లేద"ని చెప్పారు. గోలుకొండ పత్రికలో పెద్ద అక్షరాలతో వచ్చింది "ఆంధ్ర ప్రదేశ్ రెండో స్పుట్నిక్ బడ్జెట్. క్రొత్త పన్ను ప్రతిపాదనలు లేవు, లేవు,"అని. 24 గంటలైనా గడచి పోలేదు, వచ్చాయి క్రొత్త పన్నులు.

ఆర్థిక మంత్రి (డాక్టర్ బి. గోపాలరెడ్డి)—. అధ్యక్షా, ఆ బడ్జెటు వచ్చే సంవత్సరానికి (1958-59 కి) . ఈ సంవత్సరానికి కాదు.

మిస్టర్ స్పీకర్:—ఇది ఈ సంవత్సరానిది.

శ్రీ బసవ మానయ్య:—శ్రీ వారు 26-2-58 వ తేదీన 5 గంటలకు ఇక్కడ బడ్జెటును సమర్పించిన తరువాత 24 గంటలైనా సరిగాకాలేదు. ఇప్పుడు $3\frac{1}{2}$ గంటలు అయినది. ఈ లోపుననే క్రొత్త పన్నుల రేట్లు వినిపిస్తున్నారు. సంఖ్యాబలంచూచుకొని యీ సెషను లోపలనే, యీ ఆర్థిక రిపోర్టు రాక ముందే ఆమోదం అయిపోతాయనే వుద్దేశ్యంతో పన్నులు ఎక్కువచేయడానికి 16 కళలనుండి 16 సవరణలు తీసుకు వచ్చారు. అవి అచ్చయినాయి. ఇవతలకు వచ్చేసినవి.

మిస్టర్ స్పీకర్:—ఈ arguement ఉపన్యాసం అంతా రేపు సాధారణ చర్చలో చెప్ప వచ్చును. 50 నయా పైసలకు తగ్గించాలనే సవరణపై రెండు మాటలు చెప్పండి. లేక పోతే vote కు పెడతాను.

Draft Amendment to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957.

శ్రీ బసవ మానయ్య —ఈ కారణాలవల్ల 50 నయాపైసలనే సవరణను ప్రభుత్వంవారు దయచేసి విశాల దృష్టితో ఒప్పుకోవాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు:— 50 నయాపైసలని చేస్తే పన్నువేసే అవసరం వుండదు. 'ఇవి బీదల తినేవిఅని చెప్పారు. బీదలు, అందరుకూడా ముఖ్యంగా అన్నం తింటారు బియ్యం మీద పన్ను వుంది. అటువంటప్పుడు ఉల్లిపాయలపైకూడా వేస్తున్నాము. లెక్కలన్నీ జాగ్రత్తగా చూచే ఈ పన్ను వేయటం జరిగింది ఇంతకు ముందు నేను గ్రాస్ ఇన్‌కం అని చెపితే వెంకటేశ్వర్లుగారు నెట్ ఇన్‌కం అని అన్నారు. నెట్ ఇన్‌కం ను కూడా Calculate చేశాము తమలపాకులపై ఎకరానికి నెట్ ఇన్‌కం 2516 రూపాయలు ఉల్లిపాయలుపై 460 రూపాయలు వస్తుందని calculate చేశాము. 460 రూపాయలు ధాన్యము పండించే భూమికంటె ఎక్కువ. ఆ భూమిపై ఇంత డబ్బు రాదు. అందుచేత ఇది heavy tax కాదు. ఒక నయాపైస పన్ను దీనిపై చర్చ చేయకుండా ఆమోదించమని నేను గౌరవ సభ్యులనందరిని కోరుతున్నాను

Mr. Speaker : The question is.

"Snbstitute the words and figuers "50 N.P. per acre, for the words figures "Rs 5 per acre.'

The motion was negatived.

Sri K. L. Narasimharao :— I beg to move .

"For the existing entries 11 and 12 in the schedule, substitute the following entry :

Crop.	*Rate of special assessment.*
11. Betel vine.	Rs. 2 per acré.
12. Onions.	Re. 1 per acre.

Mr. Speaker : Motion moved

శ్రీ కె. యల్. నరసింహారావు.—అధ్యక్షా, నాకీనాడు పూర్వము జరిగిన ఒక సంగతి జ్ఞాపకం వస్తున్నది. ఆ నాడు ఈ Act లోని Section 5 ను చర్చిస్తున్నప్పుడు ఈ విధమైన ప్రొవిజన్ దానిలో పెట్టబడింది. "పన్నులు ఎక్కువ చేయటానికికాదు, difficulties ఏవైనా వస్తే తొలగించటానికి అని ఆ నాడు మంత్రిగారు చెప్పినట్లు నాకు జ్ఞాపకం. నెట్ ఇన్‌కం విషయం చెబుతూ తమలపాకులపై ఎకరానికి రూ. 2,516 ఉంటుందని, ఉల్లిపాయలపై ఎకరానికి 460 వస్తుందన్న చెప్పారు. ఈ రెండింటి పైన సమానంగా పన్ను వేయటానికి ప్రభుత్వము ఎందుకు ప్రయత్నిస్తున్నదో నాకు తోచటం లేదు. ఉల్లి పాయలపై గల కోపమో, లేక తమలపాకులపై గల దయో—దానికి కారణ మేదో నాకు తెలియటంలేదు. రూ. 2,516 net income వచ్చే తమలపాకులపై 5 రూ. వేయటం న్యాయమే అని మంత్రిగారు అనుకొంటే రూ. 460 net income వచ్చే ఉల్లిపాయల పై 1 రూ. ని అంగీకరించటం న్యాయ సమ్మతంగా వుంటుంది. తమలపాకులపై 5 రూ. వున్నా ఇబ్బంది కన్పించదుకాని దీనిపై ఒక రూపాయే ఎక్కువగా వుంటుంది. అందుచేత మంత్రిగారు ఒక రూపాయి అనే దానిని accept చేస్తారని ఆశిస్తున్నాను.

Draft Amendment to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957.

శ్రీ కె. వెంకటరావు — నేను accept చేయుటంలేదు.

Mr. Speaker : The question is :

For the existing entries 11 and 12 in the schedule, substitute the following entry:

Crop.	*Rate of special Assessment.*
11. Betel vine.	Rs. 2 per acre.
12. Onions.	Re. 1 per acre.

The motion was negatived.

Sri Baswa Manaiah : I beg to move.

"Substitute the words and figures 'Rs. 2 per acre' for the words figures 'Rs. 5 per acre."

Mr. Speaker : Motion moved.

శ్రీ బసవమానయ్య.—అధ్యక్షా, మంత్రిగారు కనీసం రెండు రూపాయలనైనా ఒప్పుకోవాలి. కాని ఎన్ని ఎకరాలలో తమలపాకు తోటలు వున్నవో, ఎన్నిఎకరాలలో ఉల్లిపాయల పంటవున్నదో ఆ లెక్కలు మాకు చూపించకుండా హటాత్తుగా ఈ మార్పును ప్రభుత్వం తీసుకు వస్తున్నది. అందుచేత వివరంగా ఆలోచించే అవకాశంకూడా మాకులేదు. అందుచే కనీసం రెండు రూపాయలను ఒప్పుకోవాలని మంత్రి గారిని ప్రార్థిస్తున్నాను.

श्री. के. वेंकटराव: बहुत अफसोस है

Mr. Speaker : The question is.

'Substitute the words and figures 'Rs. 2 per acre' for the words and figures 'Rs. 5 per acre.'

The motion was negatived.

Sri Vavilala Gopala Krishnayya : I beg to move

"Substitute the words and figures 'Rs. 3 per acre' for the words and figures 'Rs. 5 per acre."

Mr. Speaker : Motion moved.

Draft Amendment to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య—అధ్యక్షా, 3 రూపాయలు అయినా వుండాలని నేను ప్రతి పాదిస్తున్నాను. ఇది నా స్వంత ఆలోచనలో చేస్తున్నదికాదు. మద్రాసులో రెవెన్యూ మంత్రిగా ఉన్న సమ యంలో శ్రీ కళా వెంకటరావుగారే ఒక రిపోర్టు బైట పెట్టారు ఆ రిపోర్టును రాఘవేంద్రరావుగారు వ్రాశారు భూమి టాక్సేషన్ మీద అయన సమగ్రమైన విచారణ జరిపి కమర్షియల్ క్రాప్సుమీద పన్ను వేయాలని సూచించారు ఆ నివేదికలోనే తమలపాకులపై 3 రూ. అని వేస్తే బాగుంటుందని ఆయన చెప్పారు కమర్షియల్ క్రాప్సు పై పన్ను వేయాలనే ఆయన సూచనను అనుసరిస్తూ వారు చెప్పిన 3 రూ. లను మాత్రం మంత్రిగారు ఆమోదించటంలేదు 10 సెంట్లలో రెండు crops వేస్తే exempt చేయాలని వుంది. క్రిందటిసారి యాక్టు చేసినప్పుడు ఈ అనుమానము ఎవరికీ లేదు. ఏ పొలంలో అయినా పది సెంట్లకు మించి పండించితేనే calculate చేయాలికాని, ఒకే సర్వే నెంబరుగల భూమి లో 4, 5, పంటలువేస్తే , ఆ అన్నిటిని లెక్కలోనికి తీసుకొని, ఆ ప్రకారము పన్ను వేయము అని ఆ రోజు మంత్రి గారు చెప్పారు కానిమాచాలుకాలోని గ్రామస్తులకువచ్చిన తాఖీదులలో ఒకసర్వేనంబరు భూమిలో mixed పంటలు పండించినా వాటి ప్రకారం maximum పన్ను రేటుకన్నానంటును బట్టి మొత్తం పై పన్ను వేయాలని వుంది. Mixed crop అంటే అర్థం అది కాదు. కందిలో పత్తి వేస్తారు.

ఈ రెండు mixed గానే వుంటాయి కాని మొట్టమొదట కంది కోస్తారు తరువాత పత్తి రావచ్చు . పత్తికూడా కొద్దిగా వేరుశనగలో కలుపుతారు. ఆ రెండు పంటలలో ఏది ఎక్కువ ధనం రావ టానికి వీలు వుంటుందో దానిపైననే వేస్తారు. రెండు పంటలు వేస్తె వాటిపై maximum rate వేస్తామని అంటున్నారు. దానికి క్లారిఫికేషన్ మంత్రిగారు ఇవ్వాలని కోరుతున్నాను. రాఘవేంద్ర రావుగారి సూచనను అమలులో పెట్టాలని కోరుతున్నాను. ఆంధ్ర రాష్ట్రములో వున్నప్పుడు చాలా మంది జనంవచ్చి ఉల్లిపాయల మీద పన్ను తీసేయమని చెప్పారు దానికి మంత్రిగారు చెప్పే సమాధానం ఒకటి వుంది. "అందరు తినేది అన్నమే కదా ! బియ్యం మీద పన్నువేస్తే మాట్లాడకుండా ఊరుకొన్నారు. ఉల్లిపాయల పై వేస్తే ఎందుకు మాట్లాడతారు ? " అని అడిగారు ఆహార ధాన్యాలపై పన్ను వేయకూడదు అనే ప్రధాన సిద్ధాంతము ఒకటి వుంది. దానిని పురిస్కరించుకొని మేము అడుగుతున్నాము. అయినా ప్రభుత్వం వారు వాటిపై పన్నులు వేస్తున్నారు. ఆహార ధాన్యాలపై పన్ను తగ్గిస్తే అప్పుడు మా వాదన సరిగా వుంటుంది. కనుక వీటిపై పన్ను లేకుండా చేయాలి. అది వీలు లేనప్పుడు రాఘవేంద్రరావుగారు సూచించి నట్లు 3 రూ. లకు అంగీకరించాలి. ఒకే నెంబరుగల భూమిలో రెండు పంటలు కలిసివేసి పండించినప్పుడు maximum rate ను కాకుండా Clarification ఇవ్వవలసినదని మంత్రిగారిని కోరుతూ 3 రూ. అంగీకరించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు:—మూడు రూపాయలు అంగీకరించడానికి వీలులేదు. Mixed crops మీద Calculation గురించి వారు చెప్పిన ఇంటర్ప్రిటేషన్ సరియైనదో, కాదో తెలుసుకోడానికి వారి తాలుకా పెద్దది అంటున్నారు కాబట్టి, ఏడింట్లో, నైనా ఈ Caliculation మీద ఒక్క కేసు తీసుకు వస్తే, నేను పరిశీలించడానికి, ప్రయత్నిస్తానని చెప్పుతున్నాను. ఇక రెండవది ఆహార పంటలమీద పన్నులు తీసివేయడం అనేది జరుగని విషయము. ఆంధ్ర దేశానికి ఏదైన పన్నుల మీద ఆదాయం వసే

Draft Amendment to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957.

అది ఆహార పంటల మీదే వస్తోంది. ఇది తీసివేస్తే , రాష్ట్రానికి వచ్చే పెద్ద ఆదాయం పోతోంది. ఇందువల్ల ఉత్పన్నమయ్యే బాధలు చాలా ఉన్నాయి. మనం కూడ ఏ బొంబాయిలాగో Industrial State అయినట్లయితే , అప్పుడు ఆలోచించవచ్చు, ఆహార ధాన్యాల మీద పన్నులు తీసివేసే సమస్య గురించి ! ఇంతా చేస్తే దీనివల్ల ఒక లక్ష రూపాయలు వస్తుందేమో , అంతకన్న యిందులో ఏమీ లేదు. రాఘవేంద్ర రావుగార్ని గుర్తుచేసినందుకు కృతజ్ఞుణ్ణి. చాలా పెద్దవాడు అయ్యారు ఉన్నారో లేదో కూడా తెలియదు. సోషలిస్టిక్ పేటరన్ ఆఫ్ సొసైటీని గురించి వ్రాసిన, పెద్ద మనిషియొక్క నామస్మరణ చేసినందుకు వారితో నేను కలుస్తున్నాను.

Mr. Speaker : The question is.

"Substitute the words and figures "Rs. 3 per acre" for the words and figures "Rs. 5 per acre."

The motion was negatived.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) —అధ్యక్షా, నేను సవరణ ఇచ్చాను. అది తమ దగ్గర లేదా ?

మిస్టర్ స్పీకర్ —మీది కూడా బహుశ మూవయ్యగారి amendment లో వచ్చేసింది. రెండు రూపాయల గురించి కదా ! ఏదో ఒక్కటి పెట్టినప్పుడు దక్కినవన్ని అందులోకే వస్తాయి.

శ్రీ బి. శ్రీరామమూర్తి:—అధ్యక్షా , నేను కొద్దిగా మాట్లాడదామనుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:—వీలు లేదు.

The question is :

'That the draft amendments to the Schedule to the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957 (Andhra Pradesh Act XIX of 1957) which it is proposed to make in exercise of the powers conferred by sub-section (1) of Section 5 of the said Act, be approved. The amendment hereby made shall come into force with effect from the Fasli year commencing on the first day of July 1958.

Draft Amendment

In the Schedule to the said Act, after entry 10, the following entries shall be added, namely:—

Crop	*Rate of Special Assessment*
11. Betel Vine.	Rs. 5/- per acre.
12. Onions	Rs. 5/- per acre.

The Andhra Pradesh General Sales Tax Amendment Bill, 1958.

శ్రీ కె యల్. నరసింహారావు.— అధ్యక్షా, మొన్న తీసుకొని రాబడినటువంటి General Sales Tax Amendment Bill మీద మాట్లాడుతున్నాను. ఉద్యోగుల కర్తవ్య నిర్వహణ విషయము చెబుతున్న సందర్భంలో House adjuin అయినది. అయితే goods ను కూడ జప్తు చేసుకొనుటకు, యిందులో అవకాశాలు కల్పింప బడినవి ఆ యిబ్బందులను గురించి చెబుతున్నాను. కాని మాకు యిచ్చిన annexure ను చూచినట్లయితే దానికి, బిల్లుకు difference వస్తున్నది. మంత్రిగారు Notification వల్ల కొన్ని పొరపాట్లు వచ్చినవని అన్నారు. బిల్లులో 'Goods' కు 'accounts' కు మధ్యకామావుంది. Annexure లో ఆ కామా పెట్ట లేదు. దానివల్ల తేడా వస్తున్నది. ఆ కామా పెట్టడం అవసరమా ? కాదా ? అనే విషయం మంత్రిగారు చెబితేబాగుంటుంది. 5వ క్లాజు లోపల పెట్టబడిన కామావల్ల Goods ను కూడ సీలు చేసుకొంటారు అనేది ఒక అనుమానాస్పదమైన విషయము గా ఉండిపోతున్నది. వెంటనే దానిని వారు clear చేయడము బాగుంటుంది. ఆ తరువాత రేట్స్ మినహాయింపులు వచ్చినప్పుడు annexure లో ఉన్న Schedules అన్నీ Complete గా యివ్వలేదు. ఇక ముందు యిట్లాంటి సందర్భాలు వచ్చినప్పుడు , ఎమెండ్‌మెంట్స్ తీసుకొని వస్తున్నప్పుడు, ఆ వివరాలు Complete గా యిచ్చినట్లయితే బాగుంటుందని ఆవిధముగా ఏర్పాటు చేయవలెనని కోరుతూ నేను ముగిస్తున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, ఈ సవరణ బిల్లును మంత్రిగారు ప్రవేశ పెడుతూ యిది చాలా చిన్న విషయం అన్నారు కేంద్ర ప్రభుత్వం, Central Sales Tax ద్వారా luxury goods ను తమ అదీనములోనికి తీసుకొనడమువల్ల దానిని ratify చేసుకొనడానికి ఈ సవరణ బిల్లును తీసుకొని వచ్చారు అందువల్ల ఏ మాత్రం చర్చ లేకుండా దీనిని అమోదించ వచ్చునని మంత్రిగారు చెప్పారు. 'Aims and objects' లో ఎక్సైజు డ్యూటీ తీసుకొనేటటువంటి పొగాకు, చక్కెర, వస్త్రాలు మినహాయించుటకు, యారన్, కాటన్ సీడ్సు, కోకోనట్సును diclared goods గా మార్చుటకు , గవర్నమెంటు ఆఫ్ ఇండియా సూచనల ప్రకారము, ఆయిల్ రిఫైనరీ మీద ఉన్నటువంటి పన్నునులేకుండా చేయుటకు,వెండి, బంగారము మీద 1/4 నయాపైసలనుంచి, 1/2 నయాపైస పెంచుటకు, ఈబిల్లు ఉద్దేశించబడింది. ఈ చట్టాన్ని అమలు పరచుటలో వచ్చినటువంటి చిక్కులను మంత్రిగారు తెలియ జేశారు. ఈ రోజున మంత్రిగారు చెప్పిన విధముగా అంకెలనుమార్చడమే అయినట్లయితే Executive authority ని ఉపయోగించిచేసుకోవడము వారికి అలవాటే ! మేము అంగీకరించే పరిస్థితులలో ఈ బిల్లు ప్రవేశ పెట్టబడలేదు. ఇటువంటి సవరణలు తీసుకొని వచ్చేటప్పుడు "Working of the Act" అనే దానిని ప్రధానంగా చూడవలసి

యున్నది. ఈ చట్టం ఏ విధముగా వ్యవహరించబడుతున్నది? దానిలోవచ్చిన లోట్లు ఏమిటి ? ఆలోటులను ఏ విధముగా సవరించవలసిన అవసరంఉంది ? వర్తకులు, వర్తక సంఘాలనుంచి ఏ విధమైన అభ్యంతరాలు వచ్చినవి ? ఈ Sales Tax చట్టాల మీద మన రాష్ట్రంలో గాని, యితర రాష్ట్రాలలో గాని, ఏవైనా కమిటీలు కూర్చొని సిఫార్సులేమైన చేసినవా ? ఇతర రాష్ట్రాలలో ఏ విధముగా ఉన్నది ? ఇటువంటి విషయాలన్నింటిని సమగ్రంగా ఆలోచించి, చట్టానికి సవరణలు చేస్తే బాగుంటుందికాని ప్రస్తుత పద్ధతుల వల్ల సంవత్సరం పూర్తి అయ్యే సరికి రెండు, మూడు సవరణ చట్టాలను చేయవలసి వస్తోంది ఇక గజెట్సులో రూల్సు మీద నెలకు రెండు, మూడు ఎమెండుమెంట్సు వస్తుంటాయి ఈ విధముగా ఎన్నో ఎమెండుమెంట్సు సేల్సుటాక్సు బిల్లుమీద వస్తున్నాయి. ఖచ్చితమైన ఒక పద్ధతి ప్రకారం గాక, ఏ విషయము దృష్టికి వస్తే, దాని మీద Amendments తీసుకొని వస్తున్నారు చట్టం అమలులో వచ్చిన deffects ఏమిటి ? దానిని ఏ విధముగా సవరించాలి ? అనే విధముగా ప్రభుత్వం చూడక పోవడము చాలా విచారకరమైన విషయము మేము ఎప్పుడూ, యిదే విధముగా పనని చేస్తూనే ఉన్నాము. సంవత్సరము తిరగక ముందే మళ్లీ సవరణ చట్టము తీసుకొని రావలసి వచ్చింది. Administrative difficulties వచ్చిన పని సూచించారు. అవి ఎందువల్ల వచ్చినవో, వాటి మీద వర్తక సంఘాల అభిప్రాయాలు, సూచనలు ఏమిటో యిందులో వివరించక పోవడముచాలా శోచనీయమైన విషయమని చెపుతున్నాను. ఈ బిల్లులోని ముఖ్యాంశాలను వివరించడానికిగాను Anexture ను మాత్రం యిచ్చారు. కనీసం అంతవరకైనా సంతోషమే. కాని ఒక్క Anexure లో సమస్య పరిష్కారం మవుతుందా ? కానే కాదు. మేము department కు వ్రాశాం. తరువాత library లోకి వెళ్ళి search చేశాం. ఏమైనప్పటికి department నుంచి కాని, లైబ్రరీలో కాని, ఈ Sales Tax working మీద reports దొరక లేదు. మా కేమైనా సమాచారమివ్వగలుగుతారేమోనన్న Department వారికి వ్రాశాం. వారి దగ్గరకూడ ప్రాంతీయంగా కొన్ని లెక్కలు వున్నాయే కాని commodity వారీగా తీసుకొన్నట్టైని సరిగా వున్నట్లు వారుకూడా చెప్పలేదు. మన Sales Tax Department కు , ప్రభుత్వానికికూడ ఒక Statistical Department అనేది లేక పోవడం చాలా లోపభూయిష్టంగా వున్నదనేటటువంటి అభిప్రాయం మాత్రం కలుగుతోంది. ఈ నాటికీ తెలంగాణానుంచి ఎంత పన్ను వస్తున్నది. ? ఎంత పన్ను రావడానికి వీలున్నది. ? అనే విషయముల గురించి ప్రభుత్వానికి ఖచ్చితమైన లెక్కలు వున్నాయా అంటే లేవు లేకుంటే ఏమవుతుంది ? తడవ, తడవకు మనం పన్నులు ఎక్కువ చేసుకొని పోతున్నాం. మనకు ఎంత పన్ను రావాలి ? ఎంత పన్ను రావడం లేదు? అది ఎట్లా మనం సంపాదించాలనేటటువంటి విషయం ఆలోచించాలి. దీనిలో వున్న loop holes అన్నీ మనం ఏ విధంగా తొలగించాలనే విషయం ఆలోచించాలి ఆదాయం కావాలన్నప్పుడల్లా integration of laws అని, తెలంగాణాకు, మనకు ఒకే రకమైన చట్టాలుండాలనే దృష్టితోనే మంత్రిగారు పన్నులెక్కువచేసికోవడంతోనే సరిపోతుందా ? అంతేకాదు. Sales Tax వల్ల ఆదాయంపెరిగింది అంటే ప్రధానంగా పన్నులెక్కువ చేయడంవల్ల పెరిగిందేకాని, వసూలు చేయవలసినదంతా వసూలవుతోందా అంటే, అదిమాత్రం వసూలు కావడం లేదనే విషయం మనకు స్పష్టంగా బోధ పడుతోంది. ఈ విషయాలన్నీ సవరణ బిల్లు ప్రవేశ పెట్టే ముందు మంత్రివర్గాన్ని ఆలోచించమని కోరుతున్నాను.

తడవ తడవకు సవరణలు సూచించినంత మాత్రాన ప్రయోజనమేమిలేదు. ఈ డిపార్టుమెంటుఏ విధంగా పని చేయుచున్నదనే దానిని గురించి ఒక report మనకు యివ్వించాలి. దానిని చదువుకొని, సూచనలు చేయడానికి వీలుంటుంది. అదేమీ లేకుండా చేసినట్లయితే, అంత ఉపయోగపడదు. Sales Tax ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతుందనే విషయంలో మన కెవ్వరికా అభిప్రాయ భేదాలులేవు. అయితే పెర గడానికి కారణమేమిటి ? మంత్రిగారు చెప్పినట్లు evasion పోయిందని కానీ, ఉద్యోగస్తులలో లంచ గొండి తనం పూర్తిగా నశించి పోయిందని కానీ అనుకోవడం చాలా పొరపాటు. మేము ఇచ్చిన లెక్కలు చూసి నట్లయితే 1955-56 సంవత్సరంలో ఆంధ్ర ప్రాంతంలో రూ. 3,21,28,000—లు ఆదాయం వచ్చింది. తరువాత 1956-57 బడ్జెటు ఎస్టిమేటు ప్రకారం రూ. 366 లక్షలు తెలంగాణాలో, రూ. 219— లక్షలు. Revised estimate ప్రకారం ఆంధ్రలో రూ. 400 — లక్షలు వచ్చింది. తరువాత కొన్ని సవరణలు చేశాం. ఆ సవరణల వల్ల వచ్చింది రూ. 35 లక్షలు మాత్రమే. తెలం గాణాలో Revised Estimate ప్రకారం రూ. 7 లక్షలు తగ్గింది. రూ. 212 లక్షలు మాత్రం వచ్చింది. 1957-58 వచ్చేటప్పటికి రూ. 5,60,00,000 — బడ్జెట్ ఎస్టిమేటు. Revised Estimate చూసినట్లయితే రూ. 5 కోట్ల 75 లక్షలు. రూ 15 లక్షలు పెరిగింది. పన్ను ఎక్కువ వేస్తున్నప్పటికీకూడా, ఆదాయం పెరగడం లేదనేది, పై విషయాలవల్ల తెలుస్తుంది. తెలంగాణాలో చూసుకొన్నట్లయితే యింకా రూ. 270 లక్షలు వసూలు కావలసి వున్నది. రూ. 260 — లక్షలు మాత్రమే వచ్చింది. 1958-59— estimates లో రూ. 550 — లక్షలు మాత్రం estimate చేయబడింది. తెలంగాణాలో దీనికి రు 243/-లక్షలు మాత్రం estimate చేయ బడింది. ఇందులో వున్న increase దేని వల్ల వచ్చింది అంటే ప్రధాన కారణం మనం పన్నులు పెంచడం. కావలసివస్తే ఆ Schedule of rates ను తీసుకొని విచారణ చేయవలసిందిగా నేను మంత్రి వర్గాన్ని కోరుతున్నాను. పన్నులు పెంచినప్పటికికూడా మన ఆదా యంలో పెద్ద తేడా ఎందుకు కనిపించడంలేదో ఆలోచించమని మంత్రివర్గాన్ని కోరుతున్నాను. శ్రీ సత్యనారాయణ గారు మాట్లాడుతూ ధాన్యం వ్యాపారం చేసే వ్యాపరస్తులు కాని, పెద్ద భూస్వాములు కాని, సరిహద్దు జిల్లాల్లో వుండేవారు, ఏ విధంగా యితరరాష్ట్రాలకు బియ్యం ఎగుమతి చేస్తున్నదీ చెప్పారు యీ విషయం అందరకు తెలుసు. దీని ద్వారా మనకు రావలసిన ఆదాయం సరిగా రావడం లేదనేది ఋచ్చి తంగా కనిపిస్తోంది. Statistical Information Bureau వారిచ్చిన information ప్రకారం అభివృద్ధులవల్ల మనకు రూ. 4 కోట్లపై చిలుకు వసూలు కావాలి. అది అంతా వసూలు కావడం లేదనేది మనకు స్పష్టంగా బోధ పడుతోంది. ఎందువల్ల కావడం లేదనికూడా మనం ఆలో చించాలి. అంతేకాదు. వారిచ్చిన సమాచారాన్ని బట్టి, మామూలు ప్రజానీకం వాడుకొనే వస్తువుల మీద అమ్మకం పన్ను ద్వారా రూ. 10కోట్లు రావాలి. Luxury goods వంటివన్నీ కూడా కలిపితే రూ. 17 కోట్ల వరకు ఆంధ్రప్రదేశ్ నుంచి అమ్మకం పన్ను ద్వారా రావలసి వున్నది. ఈ నాడు యింత రావలసిన మొత్తం వున్నప్పుడు ఎందువల్ల ఇంత తక్కువ దానిలో కనిపిస్తోంది. 1958-59 estimates చూసి నట్లయితే కేవలం రూ. 8 కోట్లు మాత్రం ఆదాయం కనిపిస్తోంది. అంటే సగానికి సగం మనకు యీ రోజున ఆదాయం తక్కువ వస్తూన్నట్లు ఈ లెక్కల వల్ల కనిపిస్తోంది. కేంద్రం

The Andhra Pradesh General Sales Tax Amendment Bill, 1958.

తీసుకొనే పదార్థాలను మినహాయించినప్పటికి ఏ రు 2—3 కోట్లు మాత్రంమినహాయింపు జరుగుతుంది కాని మిగిలింది ఎందువల్ల వసూలు కాకుండా పోతున్నదో ఆలోచించమని మంత్రివర్గాన్ని కోరుతున్నాను. మన రైతులు ఆహార ధాన్యాలను ఎక్కువగా పండిస్తున్నారు, ధరలు ఎక్కువగా వున్న కారణం చేత, చేతి నిండా డబ్బులేక పోవడం చేత వారు పండించే పంట పేద ప్రజలు తినడానికి లేకుండా, పైరాష్ట్రాలకు ఎగు మతి అయిపోతోంది. దీని మీద Sales Tax రావడం లేదు. అందుచేత ఈ విషయాలన్నీ మనం తిరిగి ఆలోచించ వలసిన అవసరం ఏర్పడింది. మంత్రి వర్గం ఈ విషయంలో ఏమి చెయ్య బోతోందో సూచించాలి. మంత్రిగారికి ఏ విధంగా లారీల మీద బియ్యం యితర రాష్ట్రాలకు పోతోందో తెలుసు. బియ్యం ఈ విధంగా తీసుకు పోతుంటే ప్రభుత్వం ఏమీచేసే స్థితి లో లేదు. దీనికి మనం అసలు Act కు ఏమైనా సవరణలు చేయవలసివున్నదేమో ఆలోచించాలి. మొదటినుంచి కూడా మేము ఆహార పదార్థాల మీద పన్ను వేయకూడదని కోరుతున్నాము. కాని ఈ రోజున వేసే పన్నులు చిన్న చిన్న రైతులు., Consumer చెల్లిస్తున్నారు. దీని ద్వారా వచ్చే లాభాన్ని పెద్ద, పెద్ద భూ స్వాములు వ్యాపారస్థులు ఉపయోగించుకొంటున్నారు. దీనిని ప్రభుత్వం ఏ విధంగా చక్క చెయ్య బోతున్నదో చెప్ప కుండా , ఏదో సవరణ చట్టం తీసుకువచ్చామని, రెండు నిమిషాల్లోనే, రెండు రోజుల్లోనే pass చెయ్యాలంటే సబబుకాదు. కావలిస్తే అర్థ గంటలోకూడా pass చేయవచ్చు. దానికి ఎవరికి ఏవిధ మైన అభ్యంతరం కూడాలేదు. ప్రధానంగా దీనివిషయమై తగినంత శ్రద్ధ తీసుకోకపోతే, ఆహార పదా ర్థాల మీద పన్నులు ఎక్కువై సామాన్య ప్రజానీకం చాలా కష్టాలకు గురికావలసి వస్తోంది. ఈ విషయాలన్ని తెలిసికూడా, తెలియనట్లు కూర్చోవడం ప్రభుత్వానికి సరైన పద్ధతి మాత్రం కాదని నేను విజ్ఞప్తి చేస్తు న్నాను. నేను ఇంకొక విషయంకూడా మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. ఈనాడు లంచగొండితనం rampent గా వున్నదంటే కారణాలేమిటో లోకనాథన్ కమిటీ—(మద్రాసు ప్రభుత్వం appoint చేసిన Taxation Enquiry committee) సూచించింది. మన ఉద్యోగస్తులుకాని, Department కాని, దీనిని study చేసి ఏమైనా అభిప్రాయాలు వెల్లడి చేస్తారా? వెల్లడి చేస్తే దాని మీద ఏమనుకొంటున్నారు. ఈ committe report ప్రభుత్వం తప్పకుండా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. లోకనాథన్‌కు కమిటీ చిన్న dealers ను, రూ. 25 వేల లోపు turn over వున్నవారిని యీ Sales Tax నుంచి exempt చెయ్యాలని సూచించింది.

మిస్టర్ స్పీకర్.—మీరు మాట్లాడేది Act కు కాక, సవరణకు సంబంధించి వుండాలి. అదేమి లేకుండా మీరు Act యావత్తూ review చేస్తూ మాట్లాడుతుంటే నేను ఒక్క నిమిషం కూడా టైమివ్వను. subject మీద మాట్లాడకుండా, ఏదో report అని, general గా corruption అని, తెచ్చిన ప్రశ్న, ఈలాంటి విషయాలపై point of order యివ్వవలసి వస్తుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, నేను సవరణను గురించే మాట్లాడుతున్నాను. నేను, సత్యనారాయణగారు యిచ్చిన 8వ సవరణ వుంది. అనవసరంగా తొందరపడి, మామీద కోప్పడు తున్నారే కాని, సవరణలోకానివిషయం చెప్పిమాట్లాడం లేదు. అధ్యక్షా! మేమిచ్చిన 8వ సవరణ చూడండి.

'Provided that before issuing any direction for the payment of any penalty under sub-section (2), sub-section (3) or sub-section (4), the assessing authority shall give the dealers a reasonable opportunity to explain the omission to disclose the information, and make such inquiry as he considers necessary.'

Acts లో ఉన్నటువంటి defects ను rectify చెయ్యడానికి ఈ అవకాశం మేము తీసుకున్నాముగాని, మీ time పాడుచెయ్యాలని కాదు

మిస్టర్ స్పీకర్.ఏదైనా నా ఇష్టము వచ్చినంత టైములోనే పూర్తిచెయ్యాలి. కావున మీకు ఇంకా అయిదు నిమిషాలు ఇస్తున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—ఏది ఎలా ఉన్నా, మేము సూచించేది ఏమంటే—చిన్న చిన్న వాళ్లను అనగా 25 వేల రూపాయలు లోపు Turn over ఉండేవారిని , exempt చేయమంటున్నారు. దీని implications కూడ ఆలోచించమంటున్నారు. పదే పదే శ్రీ లోకనాధన్‌గారి పేరు ఎందుకు చెప్పిరానంటే, దీనికి సంబంధించి, ఆయన కొన్ని figures ఇచ్చారు. వాటిలో, మన ప్రభుత్వం ఒక్క అంకెనుకూడ మాకు supply చెయ్యకుండ, మమ్ములనే మాట్లాడాలని కోరుతుంది. 25 వేల రూపాయలు లోపు Turn over ఉండే వాళ్లకు శ్రీ లోకనాధన్ కమిటీవారు, ఒక flat rate fix చెయ్యమన్నారు. "నీకు ఇంత Turn over ఉంది గనుక నెలకు 30-0-0 రూపాయలో 40/— రూపాయలు ఇచ్చుకో, లేక పోతే నీ మీద ఎంత Tax వెయ్యబడుతుందో , అంతా ఇచ్చుకోవాలి. option నీకు వదలి వేస్తున్నాం"అని చెప్పారు. ప్రభుత్వాన్ని ఈ రెండిటిలో ఏదో ఒకటి చెయ్యమని ఆ కమిటీ సూచించింది. ఆ సూచన చాలాబాగుంది. దీని ప్రకారంగా ఈ 25 వేల రూపాయలలోపు Turn over ఉండే వాళ్ళు సుమారు నూటికి 70 లేక 80 మంది ఉంటారు. వాళ్ళందరూ ఈ Option మీద తప్పించుకుపోవడానికి వీలుంటుంది. Harass చెయ్యడానికి ప్రభుత్వ ఉద్యోగస్తులకు అవకాశం ఉండదు. అందువల్ల మేము కోరేది ఈ 25 వేల లోపు Turn over వాళ్ళను exempt చేసి, లోకనాధన్ కమిటీ రిపోర్టు ప్రకారంగా వాళ్ళ దగ్గరనుంచి 30/— లేక 40/— రూపాయలు వసూలు చేస్తే బాగుంటుంది. Department లో Corrupation ఉండడానికి వీలుండదు. లేకపోతే చిన్న చిన్న వ్యాపారస్తులు అల్లాడిపోతారు. 25 వేల రూపాయలు వ్యాపారం చేసినటువంటి వారికి నెలకు 100/— లేక 150/— రూపాయలకన్నా ఎక్కువ ఆదాయంరాదు. లెక్కలు వ్రాయడానికి గుమస్తాలను పెట్టుకోవాలి; స్వంతంగా లెక్కలు వ్రాయడం చేత కాక పోయినప్పటికీ, నిపుణతతో వ్యాపారం చేసేవాళ్ళు చాలా మంది ఉన్నారు.

వారికి వచ్చేటటువంటి ఆదాయము వారికిసరిపోనటువంటి పరిస్థితులలో, గుమస్తాలను Accounts వ్రాయడానికి పెట్టుకుంటే, వారికి ఎంత నష్టం కలుగుతుందో ఆలోచించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

. ఇంకో విషయం ఏమంటే , ఈ Act లో Corruption కు , Harrasement కు, Department—యొక్క Burocracy కి, అవకాశం ఇచ్చి, పురిగొల్పేటటువంటి మాటలు clauses లోను, చట్టంలోను ఇమిడి ఉన్నాయి. ఇవి సూచిస్తూ మేము కొన్ని సవరణలుకూడ ఇచ్చాము Taxation Enquiry Committee వారు కూడ దీనినే ప్రధానంగా mention చేశారు. ముఖ్యంగా " To the best of the judgement " అన్న మాటను వారు ఉదహరించి, దాని అర్థం ఏమిటని, ఆయన Judgement ను మీరు Circumscribe చేసి, describe చేసి దానికి ఒక Code లాంటిది ఏదైనా తయారు చెయ్యండని, యీ రోజు వరకు కూడ అందరు , Taxation theory మీద, practice మీద, experts అయినటువంటి వాళ్ళందరూ-దీనినే సూచిస్తూ ఉన్నారు. కాబట్టి, వాటి నన్నింటినీ, Implement చెయ్యడానికి ఎందుకు ఆలోచించరు ? నాలుగు రోజులు ఒపికగా ఆ Taxation Enquiry Committee Report, చదివినట్లయితే, అనేక చక్కటి ideas మనకు వస్తాయి. వాటిని మన రాష్ట్రానికి వర్తింప చెయ్యడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా " At the descrition of the Officer concerned " అని ఉన్నది. అంటే Officer తన ఇష్టం వచ్చినట్లుగా పన్ను వేసుకోడానానికి అవకాశం ఉంది పన్ను ఎందుకు ఎక్కువ వేశారని అడుగుతే , అప్పీలు చేసుకోమంటారు. దాని కొరకు, ఏ బెజవాడో, గుంటూరో, లేక హైద్రాబాదుకో, 40/—, 50/—, రూపాయలు ఖర్చు పెట్టుకొని రావాలి. అది కాస్తా పొయ్యే టప్పటికి, డబ్బు అంతా పోయి, ఫలితం శూన్యం. తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు Officer కు లంచం ఇచ్చి తప్పించుకుపోతే బాగుంటుంది అనే స్థితికి వస్తుంది వ్యవహారం అంతా. దీనికి అంతటికి కారణం ఈ Act లో ఉన్నటు వంటి loose wording. అంతకు మించి వేరేది ఏదీ లేదు.

50 వేల రూపాయలు పై చిలుకు, Turn—over ఉండేవాళ్ళ దగ్గరినుంచి సుమారు 85 percent ఆదాయం వస్తున్నప్పుడు 25 వేల రూపాయలు turn over అయినటు వంటి వారి దగ్గరనుంచి ఎంత ఆదాయం వస్తుందో ఆలోచించండి.

ఇంకో విషయం ఏమంటే, ఈ రోజున కొన్నింటిని మనము Central Government కు ఒప్పచెప్పాము. అప్పుడే Coal ను Central Government తీసుకు పోయింది Coal, Iron—ore,, Manganese, వీటి అన్నింటి పైన రెండు నయాపైసలు, మూడు నయా పైసలు tax వేస్తున్నాం. ఒక వైపు రైతు ఎంత పండించినా చాలక, అల్లాడి పోతూ, దివాళా తీస్తుంటే, అలాంటి వాడిమీద ఆరు నయాపైసలు వసూలు చెయ్యాలని మనం ఇక్కడ Act ప్యాసు చేశాము. దీనికి moral Justification ఏమైనా ఉందా ?

పెద్ద పెద్ద వ్యాపరస్తులు మన దేశంలో చౌకగా గుడ్డను, ఉత్పత్తి చేయించి కూలీలకు తిండి పెట్టకుండ, జీతాలు ఇయ్యకుండా, మాడ్చి, ఉత్పత్తి ఎక్కువ చేయించి, విదేశాలకు పంపించి ఎక్కువ లాభాలు పొంది, కోటీశ్వర్లు అవుతూ ఉన్నారు. అలాంటి వారిమీద ఎక్కువ Sales Tax వేసే

అవకాశం ఉంటే , మన నెత్తిన ఇంత పన్ను పడేది కాదు మామూలు ప్రజా సామాన్యం మీద ఇంత పన్ను పడేది కాదు.

ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న Road Transport కూడ పన్నులన్నీ చెల్లించ వలసిందేనని, శ్రీ గోపాల రెడ్డిగారే చెప్పారు. మన ప్రభుత్వమే అలాగ చెల్లిస్తున్నప్పుడు, Central Government ఎందుకు చెల్లించదు ? Foreign Market లావాదేవీలలో, ఎక్కువ రాబడికి, Central Government వారికి చాలా scope ఉన్నది. అలాంటప్పుడు బొగ్గు మీద రెండు నయాపైసలు Iron ore మీ రెండు నయాపైసలు Sale Tax వేశాము ఇక మిగిలిన పంచదార, కెరోసిన్ మొదలైన వాటిమీద అంతకంటే ఎక్కువ వేస్తున్నాము. ఇది ఏమి న్యాయమో నాకు బోధపడడంలేదు. centre ఇవన్నీ మన దగ్గరనుంచి తీసుకొంటుంది. గనుక మనకు ఎక్కువ నష్టం వస్తుంది. ఈ నాటి కైనా సరే, తప్పని సరిగా గనుల ద్వారా, ఖనిజ సంపద ద్వారా ఎక్కువ ఆదాయము రాబట్టడానికి ప్రయత్నం చేయాలి. మన పరిశ్రమలనుంచి ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించుకోవాలి. ఎంత సేపటికి రైతుమీద పన్ను తప్పనాకు ఏమీ అగుపడ్డం లేదు. ఈ పన్నుల భారాన్ని మోసేటటువంటి స్థితి దాటిపోయే పరిస్థితులు వస్తున్నాయి.

ముఖ్యంగా మన లాంటి వెనుకబడినటువంటి ప్రాంతాలలో ఖనిజాలే ఎక్కువ దొరుకుతాయి. వాటినన్నింటిని , తాతాకు, బిర్లాకు, చౌకగా కట్ట బెట్టేసి, వారికి సంపూర్ణ స్వాతంత్రం ఇచ్చినందువల్ల కోటాను కోట్లు సంపాదించుకుంటున్నారు. అలాంటివాళ్లు దేశాన్ని ఏ విధంగా వృద్ధి చేస్తారో తెలియదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్రధాన ఉద్దేశ్యం, అందరికి పనులు కల్పించి ,ప్రజలకు ఎక్కువ సౌకర్యాలు చెయ్యవలసింది పోయి, తాతాకు, బిర్లాకు, దేశాన్ని కట్టబెట్టడం అనేది సరియైనటువంటి విధానంకాదని మేము అనుకొంటున్నాం.

అందువల్ల ఈ Iron ore , మొదలైనటువంటివి అన్ని declared goods క్రిందకు తీసుకొని వచ్చి కేంద్ర ప్రభుత్వం వారు దానిమీద తక్కువ Sales Tax వెయ్యడం సరైనటు వంటి పద్ధతికాదు. కొంత మంది, కాంగ్రెస్ మిత్రులు ఈ విషయాన్ని సరిగా ఆలోచించకుండా Production charges, పెరుగుతవని, ఏవో చిలక పలుకులు లాగ వర్ణించడం సరిపోయింది అది సరియైనటువంటి పద్ధతి కాదు.

అందువల్ల కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయాలన్ని ఖచ్చితంగా చెప్పి, దీనిని తీవ్రంగా ఆలోచించా లని విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—అధ్యక్షా, చేసినట్టి ఉపన్యాసములకు, ఈ సవరణ బిల్లుకు ఎలాంటి సంబంధం లేకుండా వున్నది. వచ్చిన సవరణలు గూడా మేము పెట్టిన అమెండింగ్ బిల్లుకు సంబంధం లేకుండా ఉన్నది. అసలు Act లోఉన్నవాటిని సవరణ చేయుటకు వారు ప్రయత్నించుచున్నారు. మేము ఏ అమెండ్‌మెంటు పెట్టుచున్నామో వాటిని గురించే చర్చ జరుగునట్లు మీరు తగు జాగ్రత్త తీసికొని చూడాలని మనవి చేయుచున్నాను. ఏదో administration report మీద లేక

The Andhra Pradesh General Sales Tax Amendment Bill, 1958.

సేల్సు టాక్సు శాఖ మీద మాట్లాడినట్లు మాట్లాడకూడదు ఈ అమెండింగ్ బిల్లు యొక్క స్కోపు చాలా పరిమితమైనది. ఏవో కొన్ని సెక్షన్సుకు మాత్రమే మేము చేస్తున్నాం అంతేకాని Turn over ఎంత ఉండాలి లేక లంచగొండి తనమును ఎట్లా రూపుమాపాలి అనే విషయముల మీద మాట్లాడడం సందర్భానుచితంగా లేదని అనుకొనుచున్నాను. ఏదో ఒక సెక్షనుకు సవరణ తీసుకొని వస్తే పూర్తి చట్టమును పరిశీలన చేయుటకు ప్రారంభించితే ఏ పనీ జరుగదు కాబట్టి ఆ సెక్షను గురించి మాత్రమే గౌరవ సభ్యులు మాట్లాడడం మంచిది కావాలంటే డిమాండ్సు మీద మాట్లాడవచ్చు లేదా బడ్జెట్ జనరల్ డిస్కషన్ సందర్భంలో మాట్లాడవచ్చు. లేకపోతే రేపు Commercial Tax మీద ఒక డిమాండ్ పెట్టి అడ్మినిస్ట్రేషన్‌లోని Curruption ను గురించి కావాలంటే ఎన్ని సూచనలు అయినా చేయవచ్చు. అయిదు నిమిషములలో ప్యాసు అవుతుంది. అనుకొన్న బిల్లు మీద శ్రీ వెంకటేశ్వర్లు గారు 39 నిమిషములు లేని పోని వ్యవహారములు మాట్లాడినారు. వీరు చెప్పినట్లుగా లోకనాథం కమిటీలో లేదు. 25 వేల turn over గురించి ఎప్పుడో మీరు కావాలంటే, క్రమేణా చేయడం మంచిది" అని అన్నారు. మేము లోకనాథం కమిటీ రిపోర్టును తెప్పించడానికి ప్రయత్నిస్తున్నాం అది వచ్చినప్పుడు మేముకూడ పరిశీలన చేస్తాము. షుగర్, టొబాకో, టెక్స్టైల్సు విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం మనకు ఎలాంటి నష్టము కలిగించేది కాదు. అన్ని రాష్ట్ర ప్రభుత్వములు కోరిన మీదట చేసిన నిర్ణయమది. దానిలో Consequential amendments ను మనము ఇప్పుడు చేసుకోవలసివుంది. తరువాత ఆర్థిక మంత్రుల సమావేశంలో ఈ 15 విలాస వస్తువుల మీద ఒక యూనిఫారం టాక్సు ఉంటే బాగుంటుందని చెప్పడం జరిగింది. దానివల్ల మనకు వచ్చే లాభం లేక పోయినప్పటికి ఒక యూనిఫార్‌మిటీ అన్ని ప్రాంతాలలోనూ ఉంటుందనే భారంతో ఈ సవరణ చట్టమును చేస్తున్నాము.ఏదో over sight వల్ల ఇదివరకు Act లో కొన్ని defects వచ్చాయి అందువల్ల ఈ బిల్లు ఇప్పుడు పెట్టినాము. నేను మొదట చెప్పినట్లుగా ఇందులో క్రొత్త విషయం ఏమీ లేదు. Oil seeds, Coconuts, Cotton seeds విషయంలో కేంద్ర ప్రభుత్వమువారు ఇచ్చిన Clarification మీద ఆధారపడి ఇవి తీసికొని రావలసి వచ్చింది. తరువాత జ్యూయెలరీ విషయంలో Interpretation లో కొన్ని జిల్లాలలో 2% ఇవ్వమని కోరుచున్నారు. కాబట్టి 2%కాకుండా 1/4% కాకుండా 1/2% పెట్టాలని మాఉద్దేశం ఇందులో మద్రాసుప్రభుత్వంగూడ మమ్ములనుతొందర చేస్తున్నది. మన దక్షిణ రాష్ట్రాలలో బంగారానికి, వెండికి యూనిఫారం రేటు ఉంటే బాగుంటుందని వారు చెప్పుచున్నారు. కాబట్టి ఈ విషయాన్ని ఇప్పుడే మేము తీసికొని వచ్చినాము ఇక కిరోసిన్ విషయంలో కేంద్ర ప్రభుత్వంవారు కాల్‌టెక్స్ వారికి కొన్ని assurences ఇచ్చారు. దానివల్ల మనకు నష్టం లేదు. మన దేశంలో గొప్ప పరిశ్రమ నెలకొల్ప బడింది. వారు వాల్తేరులో పరిశ్రమను స్థాపించక ముందే కేంద్ర ప్రభుత్వం నుండి కొన్ని వాగ్దానములను పొందినారు. వాటిని ఇప్పుడు అమలులో పెట్టుటకు ప్రయత్నం జరుగు చున్నది. అందువల్ల వివాదం లేకుండా దీనిని అంగీకరించాలని కోరుచున్నాను. మిగతా విషయాలన్ని మామూలు విషయాలే. కాబట్టి వీనిని సెలెక్టు కమిటీకి పంపనవసరం లేదని కోరుచున్నాను.

శ్రీ కె. యల్. నరసింహారావు.— అధ్యక్షా, ఒకచిన్న Clarification కావాలి. goods కు accounts కు మధ్య "కామా" ఉంటుందా ? ఉండదా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి:— "కామా" ఉంటుంది,

The Andhra Pradesh General Sales Tax Amendment Bill, 1958.

Mr. Speaker: The question is:

'That the Bill be referred to a Select Committee.'

The motion was negatived.

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1958, be taken into consideration at once."

The motion was adopted.

Clause 2.

Sri Pillalamarri Venkateswarlu : *Mr. Speaker,*

Sir, I beg to move;

'Add the following after the words 'sufficient reasons' in sub-section (2) (e) of section 12 of the principal Act.

'which should be given in writing to the party concerned and subject to the ratification of the immediate superior authority."

Mr. Speaker: Motion moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—దీని ద్వారా రిజిస్ట్రేషన్ కాన్సల్ చేయుటకు ఉద్యోగులకు అధికారం ఇవ్వబడింది. అందులో "sufficient reasons" చూపాలని అన్నారు. ఏమిటి ఈ reasons ? అనేవి ఇవి అన్ని పార్టీలకు లిఖిత పూర్వకంగా ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అంతేగాక అతని దగ్గరినుండి explanation తీసుకోవాలి. సామాన్యంగా A. C. T. os ఉన్న పరిస్థితులను తెలియ చేసినా డిపార్టుమెంటువారుగాని, మంత్రిగారుగాని అర్థం చేసుకోలేరని పూర్తిగా చెప్పరు. నేను చెప్ప దలచుకున్న భావమును వారు గ్రహించే వుంటారు. అలాంటివి చాలా ప్రాంతాలలో జరుగుతూ ఉంటవి. చిన్న చిన్న కాఫీ హోటళ్ళదగ్గరినుండి నూనె డబ్బాలు నేతి డబ్బాలు, తెచ్చుకొనే వారిదగ్గరి నుండి దబాయించి లంచాలు తీసుకొంటూంటారు అదేవిధంగా registration concel చేస్తామంటే వర్తకులు కోర్టులకు వెళ్ళుటకు భయపడి, వారి కాళ్ల వ్రేళ్ల పడి లంచములు తినిపించడం, దాని తర్వాత చర్య తీసుకొంటాము అన్నవారిపైన తీసుకోకుండా పోవడం జరుగుతున్నది. ఒక వేళ దానిని రద్దు చేయ దలచుకొన్నట్లయితే 'రద్దు చేస్తున్నానని' నోటీసు ఇచ్చి ఆపైన Superior Authority ratify చేసిన తర్వాతనే చర్య తీసుకొనమని మేము సూచిస్తున్నాము. మేము 'చర్య తీసుకొన వద్దని' చెప్పలేదు. మేము ఇటువంటి సూచనలు ఎందుకు చేస్తున్నామంటే పై ఆఫీసర్సు 'దేవుళ్ళు' క్రిందివారు పాపాలుచేసినారు అనే వుద్దేశ్యముతో కాదు. మేము ఒక్కరమే కాదు. Maximum గురించి చెప్పే

వారే కారు. శ్రీ బూర్జువా economists, యింకా John Mathai మొదలైన అనుభవజ్ఞులుకూడ యీ Sales Tax విధింపు విధానములో ఎన్నో సూచనలు చేయడము జరిగినది అందుచేత యీ ఆఫీసర్సుకు absolute Powers యివ్వడ మనేది సరియైన పద్ధతికాదు. పవర్సును లిమిట్ చేయాలి. చేసినప్పుడే Comption కు గాని, evasion కు గాని తావుండదు అని మేము చెప్పుతున్నాము. ఆ విషయాన్ని వారు చెప్పినారు. కాని చట్టములో గల లోట పాట్లను దిద్దుకోమని చెప్పడానికిమాకు అవకాశము లభించింది అందుచేతనే యీ విషయాన్ని మా దృష్టికి తీసుకొని వస్తున్నాము. ఇప్పుడు మా amendment పై చర్చ జరిపితే ఏమీ ప్రమాదము లేదు. ఈ రోజున registration అంత తొందరగా రద్దు చేయక పోతే వచ్చిన నష్టము యేమీలేదు. ఆఫీసర్స్ dealer ను పిలుస్తాడు. విచారణ చేస్తాడు. అప్పుడు లైసన్సు రద్దు చేయడము జరుగుతుంది. ఒకవేళ రద్దుచేసినా, చేయక పోయినా స్థానికముగా వుండే ఆఫీసర్సు లంచగొండి తనానికి అవకాశము లేకుండా అవుతుంది. ఆ విషయాన్నే మేముకూడ సూచిస్తున్నాము. ఇప్పుడేకాదు . అనేక తడవలు మేము యీ రక మైన సూచనలు చేసినాము. కనుక ఈ amendment లోని language బాగుండకపోతే దానిని సరి దిద్ది యీ amendment ను ఆలోచించి ఆమోదించమని కోరుతున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట) :—ఈ amendment విషయములో యిప్ప డింత దీర్ఘ ఉపన్యాసము చేయనక్కరలేదు. ముఖ్యమైన points రెండే వున్నాయి.మీకు నచి నటువంటి appeals చూసుకుంటే లక్షకు పైన turn over వుండే వారి దగ్గరనుంచే వస్తుంటాయి. అంత చిన్నవారు ఎవ్వరూ appeals కు పోవడమే లేదని అర్థము. Officer జులుం ఏదైనా వుంటే చిన్నవాని మీదనే ఎక్కువగా వుంటుందని చెప్పుతున్నాను. అది మేమే చెప్ప నక్కర లేదు. మనం అసెంబ్లీలోని వర్తక ప్రముఖుల ద్వారా తెలుసుకొన వచ్చును. Appeal కు వెళ్లే అవకాశము చిన్నవారికి వుండదు. కనుక క్రింది ఉద్యోగులకు absolute power యివ్వకుండా పై వారికి Ratification కు లోబడి మాత్రమే చర్య తీసుకోవాలని ఒక Rule ను మనం ప్రవేశ పెట్టితే కొంతవరకు అయినా రక్షణ కలిగించినట్టవుతుంది. అందుచేత యీ amendment ను సాను భూతితో ఆలోచించమని కోరుతున్నాను .

డాక్టర్ బి. గోపాలరెడ్డి:— నేను దీనిని accept చేయడము లేదు. వెల్లంకి విశ్వేశ్వర రావుగారు, సత్యనారాయణగారు చెప్పినట్లుగా arbitrary గా ఏ ఆఫీసరైనా ఎవరిపైన అయినా జులుం చేసి Registration cancel చేసిన దృష్టాంతము వారిదృష్టికి వచ్చిందేమో గాని యీ సంఘటనలు నా దృష్టికి రాలేదు. అది కాకుండా చిన్నవారి పై ఆఫీసర్లకు appeal చేసు కొవడానికి రైట్ వుంటుంది. అందుచే ప్రతిది Superior కు Officer గారు ratify చేయనిదే చిన్న officer యేమీ చేయకూడదని అనడము న్యాయము కాదు గనుక దీనిని నేను అంగీకరించలేకపోతున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ:—యీ Right of appeal గురించి నేను ముందే మనవిచేసి యున్నాను. చిన్న వర్తకులు ఎవ్వరు appealకు పోవడము లేదులని చెప్పినాను. అది మొదటివిషయము

రెండవది ఏదైనా యిటువంటి జులుం వుంటే ప్రభుత్వ దృష్టి తెమ్మంటున్నారు గాని ప్రభుత్వంలో వుండే port folios అన్నిటికంటే Finance port folios నుంచి ఏదైనాజరగవలెనంటే సంవత్సరాలు పడుతుంది. ఉదాహరణకు ఏదైన Petition పంపితే 6 మాసాలకు గాని acknowledgement రావడమే కష్టము. మా స్వంత వ్యవహారంలోకూడా యిప్పటికి 8 మాసాలు అయి acknowledgement రావడము లేదు.

మిస్టరు స్పీకర్:—మీకు time allow చేస్తున్నానని మీరు ఇష్టము వచ్చినట్టు irrelevant subjet పై మాట్లాడము సరికాదు. మీరు మీ ఉపన్యాసాన్ని తొందరగా ముగించాలి.

Mr. Speaker: The question is:

'Add the following after the words 'sufficient reasons' in sub-section (2) (e) of Section 12 of the Principal Act,-

'which should be given in writing to the party concerned and subject to the ratification of the immediate superior authority'.'

The motion was negatived.

Mr. Speaker : The question is.

'That Clause 2 stand part of the Bill.'

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Clause 3.

Sri P. Satyanarayana · For the existing proviso under sub-section (4) of Section 14 of the Principal Act, substitute the following:

'Provided that before issuing any direction for the payment of any penalty under sub-section (2) or (3) or (4) the assessing authority shall obtain the sanction of the immediate superior authority who in his turn shall decide after having heard both the assessing authority and the dealer concerned'.

Mr. Speaker : Motion moved.

శ్రీ పి సత్యనారాయణ:—ఇప్పుడు మనం చర్చించిన సవరణకు తుల్యమైన సవరణ యిదికూడా. అందు చేత దీనిపై చర్చించడానికి ఏమీలేదు. కాబట్టి దీనిని ఆమోదించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—తుల్యమైన కారణాలవల్లనే నేను వారు తెచ్చిన సవరణను ప్రతిఘటించుచున్నాను.

The Andhra Pradesh General Sales Tax Amendment Bill, 1958.

Mr. Speaker : The question is.

'For the existing proviso under sub-section (4) of Section 14 of the principal Act, substitute the following.

'Provided that before issuing any direction for the payment of any penalty under sub-sections (2) or (3). or (4) the assessing authority shall obtain the sanction of the immediate superior authority shall obtain the sanction of the immediate superior authority who in his turn shall decide after having heard both the assessing authority and the dealer concerned'.

The motion was negatived.

Sri P. Satyanarayana : I demand a division sir.

The House then divided.

Ayes..*25* Noes...49

The motion was negatived.

Sri Pillalamarri Venkateswarlu : I beg to move.

'In sub-section (1) of Section 14 of the Principal Act, after the words 'best of his judgement', insert the words,'as explained in the rules made thereunder'.'

Mr. Speaker : Motion moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—ఇది చాల ప్రమాదకరమైన సవరణ. 'Best of the Judgement,' అనే దానిని సరిగా డిఫైను చేయవలసిన అవసరమున్నది. ఈ పదాలు అస్పష్టంగా ఉండడంవల్ల అధికారుల జులుం పెచ్చు పెరిగిపోయే ప్రమాద మున్నది. ఉద్యోగులకు ఇంతటి విస్తృతాధికార మివ్వడం వల్ల లంచగొండితనం పెరిగిపోతుంది. లోకనాధన్ కమిటీ రిపోర్టులో కూడ యీ విషయమే తెలియచేయబడింది. యీ పదాలను సరిగా నిర్వచించాలని అధికారులు చర్యలకు హద్దుపద్దులు ఏర్పాటు చేయాలని నా అభిప్రాయం . అయితే లోకనాధన్ కమిటీ వారు యీ పదములన్న బట్టి ఉద్యోగులకు దఖలు పడే హక్కులను ఏ విధంగా అమలు పరచాలి, ఎట్టి పరిస్థితులలో వారు వర్తకుల లెక్కలను తనిఖీ చేయాలి అనే విషయములన్నిటిని సమగ్రంగా నిర్వచిస్తూ ఒక గైడ్ తయారు చేయ మన్నారు. ఏ పరిస్థితులలో ఒక అధికారి తన డిస్క్రెషనరీ పవర్సు చెలాయించవచ్చో వివరించవలసి యున్నది. లేనిచో లంచగొండితనము పెరిగిపోతున్నది. లంచాలు ఉద్యోగస్తులు పుచ్చుకొనడము లేదని ఎవరూ చెప్పలేరు. ఆ విధముగా మంత్రులెవరైనా చెప్పినట్లయితే వారికి గ్రామీణ ప్రజలతో పరిచయము లేకుండా పోతున్నదని అనుకోవలసివస్తుంది. మేము గ్రామాలలోను, పట్టణాలలోను తిరగడమువల్ల మాకున్న అనుభవాన్ని పురస్కరించుకొని లంచగొండితనము ఏ మాత్రము తగ్గడము లేదని తెలియ చేస్తున్నాను. జాన్ మత్తయ్, లోక నాధన్ మొదలయిన ప్రవీణుల అభిప్రాయం ప్రకారము అధికారులకు గల అధికారాలను సుస్పష్టంగా నిర్వచించాలి. ఉద్యోగులకు విచక్షణాధికారము ఉండడమువల్ల ఎంతో మంది

వర్తకులు కష్టనష్టాలకు గురవుతున్నారు. రూల్సులో కూడ చట్టములో ఉపయోగించిన పదములకు సరైన నిర్వచనము కనబడటము లేదు బిల్లులో ఉపయోగించిన మాటలకు సక్రమమైన నిర్వచనము చేసిననే గాని శాసనమును సరిగా అమలు పరచడము సాధ్యము కాదు. కాబట్టి నా సూచనలన్నిటినీ గమనించి యీ సవరణను అంగీకరించవలెనని కోరుతున్నాను

డాక్టర్ బి గోపాలరెడ్డి —యీ క్లాజులో ఉపయోగించిన మాటలకు ఒక నిశ్చితార్థము ఉన్నది. ఈ ఇన్‌కంటాక్సు మాన్యుల్ మొదలయిన వాటిలో నిర్వచనములున్నవి. ఏ వర్తకుడయిన టరన్ ఒవర్‌ను సరిగా చెప్పక నిజమైన లెక్కలను దాచి వేస్తున్నాడని అనుమానించినప్పుడు ఉద్యోగులకు యీ విస్తృతాధికారములుండడము అవసరము. ఆ అధికారాలు ఉపయోగిస్తేనేగాని ఈ డిపార్టుమెంటు పని చేయడానికి వీలుండదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— 'Best of the Judgement' అనే మాటలను డిఫైన్ చేయమని కోరుతున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి - కమర్షియల్ టాక్సెస్‌మాన్యువల్‌లో యీ నిర్వచనములన్నీ ఉన్నాయి. ఏ సందర్భములో ఉద్యోగులు తమ విచక్షణాధికారములను ఉపయోగించుకోవచ్చో నిర్వచింపబడింది.

Mr. Speaker : The question is.

'In sub-section (1) of Section 14 of the Principal Act, after the words 'best of his judgement', insert the words as explained in the rules made thereunder'.'

The motion was negatived.

Sri P. Satyanarayana : I beg to move.

'For the words 'four years', wherever it occurs substitute the words 'two years'.'

Mr. Speaker : Motion moved.

శ్రీ పి. సత్యనారాయణ:—కాంగ్రెసు పక్షమునకు చెందిన ఇద్దరు ముగ్గురు వణిక్ప్రముఖులు ఈ అమ్మకము పన్ను వసూలు చేయడములో వర్తకులకు కలుగుతున్న ఇబ్బందులు గురించి చెప్పారు. నాలుగు సంవత్సరముల వరకు లెక్కలను ఉంచడమనేది ఏవో పెద్ద కంపెనీలకు తప్ప చిన్న చిన్న వర్తకులకు చాలా యిబ్బందిగా ఉంటుంది. నూటికి 30, 40 కంపెనీలు దివాల ఎత్తుతూ ఉంటాయి. ఈ పరిస్థితులలో నాలుగు సంవత్సరముల క్రిందటి లెక్కలను కూడా ఉద్యోగులను తిరిగి తనిఖీ చేయవచ్చునని అన్నట్లయితే వారిని హెరాన్ చేయడం మాత్రమే అవుతుంది. కాబట్టి ఈ నాలుగు సంవత్సరముల పరిమితిని రెండు సంవత్సరములకు తగ్గించమని కోరుతున్నాను. అన్ని పార్టీలవారు దీనిని ఏకగ్రీవముగా బలపరిచి ఉన్నారు కాబట్టి దీనిని మంత్రిగారు అంగీకరించవలెనని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—ఈ సవరణను నేను బలపరుస్తున్నాను. నాలుగు సంవత్సరములనే దానిని రెండు సంవత్సరములని మార్చినట్లయితే ప్రభుత్వమునకు వచ్చిన ఇబ్బంది ఏమిటో బోధ పడడం లేదు. నాలుగు సంవత్సరముల క్రిందటి లెక్కలను కూడా తిరిగి తనిఖీ చేసే అధికారము ఉద్యోగుంకిచ్చినట్లయితే చాలా యిబ్బంది కలుగుతుందని కొంతమంది మాతో చెప్పారు. యీ విధమైనటువంటి అధికారము ఉద్యోగులకు ఇవ్వడమువల్ల ఎక్కువ కాలాయాపన చేయడము మాత్రమే అవుతుంది. వర్తకులకు, ఉద్యోగులకు ఇబ్బంది కలగని విధముగా ఈ క్లాజును సవరించమని కోరుతున్నాను. ఇప్పుడున్న విధంగా ఈ క్లాజున్నట్లయితే లంచగొండితనమనేది పెరగడమే కాకుండా ప్రభుత్వానికి రావలసినంత ఆదాయమురాదు. కాబట్టి ఈ సవరణను అంగీకరించమని కోరుతున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—గత సంవత్సరమే నాల్గేండ్ల వెనుకటి లెక్కలను కూడా ఉద్యోగులు తిరిగి తనిఖీ చేయవచ్చుననే నిబంధన పెట్టాము.ఇంకనూ పూర్తిగా ఒక సంవత్సరమయినా కాలేదు. ఇంతలోనే దానిని మార్చ వలసిన అగత్యము లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అధ్యక్షా! రు 25,000 లలోపు turn over ఉన్న వాళ్ళను దీనిలోనుంచి మినహాయించమని కోరాము. రు. 25,000 లలోపు turn over ఉండేవారిమీద మనకువచ్చేఆదాయం తక్కువ. దానికోసం maintian చేస్తున్న staff చాలాఎక్కువ. అందువల్ల 25 వేలలోపు వారినుంచి ఎంత tax వస్తున్నదనీ, దానికి staff కు ఎంతకర్చుఅవుతున్నదని అడిగినాము. ఈ ఆదాయము, ఖర్చు—రెం డూ పోల్చి ఆలోచించమని ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చాము. అందుకోసం లోకనాథం చెప్పినదిగాని—

డాక్టర్ బి. గోపాలరెడ్డి:— ఆలోకనాథుడుఎవరు? చాలాస్మరిస్తున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.— లేకపోతే శ్రీ జాన్ మత్తాయ్ గారు మంత్రి గారికి తెలిసి ఉండవచ్చును. ఆయన రు 30 వేలు అనిసూచించారు. ఆవిధంగా experts అంతా సూచిస్తూంటే, యిదే విధంగా కొనసాగించటం సవ్యంగాలేదు Administrive difficulties అంటూ corruption ను ప్రోత్సహిస్తున్నారు. Sales Tax ఎగవేస్తున్నారని చెప్పటానికి moral గా ప్రభుత్వమునకు హక్కులేదని చెబుతున్నాను. Act లో అన్ని అవకాశాలు యిచ్చారు. ఉద్యోగుల్ని harass చేయటానికి అవకాశాలుకల్పిస్తున్నారు. దీనిని తగ్గించటానికి opposition నుంచిగాని, లేక వారిస్నేహితులు గాని ఎవరుసూచనలుచేసినా పట్టించుకొనుటలేదు. దీనివల్ల చాలానష్టం కలుగుతోంది. ఈసవరణవల్ల చిన్నవారిమీద harassment తగ్గటానికి ప్రభుత్వమునకు ఎక్కువడబ్బు రావటానికి వీలున్నది. దీనిలో slabs పెట్టినా సరిపోతుందని చెప్పాము. రూ. 25,000 లు turn over ఉంటే రూ. 30 లనో, నెలకుయింతనో తత్తుల్యమైన tax అనో పెట్టండి. Bus passengers నుంచివసూలు చేసేటప్పుడు అట్లాంటిది పెట్టలేదా? Bus operators కు, ఎంతో లాభాలు వచ్చేవారికి సహాయంచేయటానికి ప్రభుత్వమునకు అభ్యంతరము ఉండదు. చిన్నవ్యాపారస్తులకు సౌకర్యము కలుగజేయమని ప్రాధేయపడినప్పటికీ మంత్రిగారి మనస్సు కరుగుటలేదు. ఎంత కటినమైన మనస్సో?

డాక్టర్ బి గోపాలరెడ్డి — చాలాపాషాణహృదయము! చిన్నవ్యాపారస్తులు గాని, పెద్దవ్యాపారస్తులు గాని ఎవరి Account Books అయినా Check చేసుకొనుటకు, దర్యాప్తు చేసుకొనుటకు, తెమ్మనిచెప్పవలసివస్తుంది కనుక ఆ discretion ఆఫీసర్సుకు యిస్తేనేమంచిది. రూ. 25,000 లలోపు turn over ఉంటే account books తెమ్మని చెప్పకూడదని, తతిమ్మావారిని తెమ్మని చెప్పాలనడం administration కు లాయికీకాదు. అవివారి investigation కు ఉపయోగపడేవిషయాలు. ఎవరి ఎకౌంట్సు అయినా తెప్పించుకునే అధికారం ఉండాలి. అందువల్ల ఈసవరణకు నేను ఒప్పుకొనలేకుండావున్నాను.

Mr. Speaker· The question is:

"For the words 'four years' wherever it occurs substitute the words 'two years".

The motion was negatived

Mr. Speaker: The question is:

'That Clause 3 stand part of the Bill.

The motion was adopted.

Clause 3 was added to the Bill.

Clause 4.

Mr. Speaker: The question is

'That Clause 4 stand part of the Bill.'

The motion was adopted.

Clause 4 was added to the Bill.

Clause 5.

Sri P. Satyanarayana: I beg to move.

'Add the following at the end of sub-section (4) of Section 28 of the principal Act:

'In the case of those dealers whose turn-over is Rs. 25,000 and above.' "

Mr. Speaker: Motion moved.

శ్రీ పి సత్యనారాయణ·— అధ్యక్షా! ప్రభుత్వంయిచ్చిన సవరణఏమంటే—

"For the purposes of sub-section (2) or sub-section (3), any such officer shall have power to enter and search, at all reasonable times, any office, shop, godown, vessel, vehicle or any other place of business or any building or place where such officer has reason to believe that the dealer keeps or is, for the time being, keeping any accounts, registers or other documents of his business."

ఇది హింసాత్మకమ్మైన వ్యవహారము. అతనునిజంగా నేరంచేసినపుడు కటినచర్యతీసుకొనుటకు ఉద్దేశింపబడిన క్లాజు. సిద్ధాంతంలో దీనిని మేము వ్యతిరేకించటము లేదు. దీనిని తప్పకుండా అమలు

జరుపవలసినదే. లేకపోతే tax రాదు evade చేయబడుతుంది కాని యిప్పుడున్న sales tax వ్యవహారంలో ఉన్న ప్రధానలోపము ఏమంటే— Penny wise, Pound foolish—అనేవిధంగా కొంతవరకూ జరుగుతోంది. కోటానుకోట్ల రూపాయలు పెద్దపెద్దవర్తకులు అనేకవిధాలుగా ఎగగొడుతున్నప్పుడు దానిని అరికట్టడానికి తగినచర్యలు తీసుకోకడం, బందోబస్తు చేయలేకపోవడం, జరుగుతున్నది. అయితే చిన్నవర్తకులు అతిస్వల్పమయిన evation చేస్తున్నట్లయితే అతికటినమైన చర్యలు తీసుకొనుటకు బిల్లులో క్లాజులు, రూల్సు పెడుతున్నారు ఈవిధానం ఎంతమాత్రం బాగుండలేదు. అందువల్ల ఈక్లాజును అలాగేవుంచి కటిన చర్యతీసుకొనవలసి వచ్చినప్పుడు రూ. 25,000ల turn over కు మించినవారికే యిది apply చేసి రూ. 25,000 క్రిందివారికి వద్దని కోరాము. అందువల్ల దీనిని సానుభూతితో ఆలోచించమని కోరుతున్నాను ———

Mr. Speaker: The question is

'Add the following at the end of sub-section (4) of section 28 of the principal Act:

'In the case of those dealers whose turn-over is Rs. 25,000 and above.' "

Sri Pillamarri Venkateswarlu: I demand a division Sir

The House then divided

Ayes .. 17 Noes ... 45

The motion was negatived.

Mr. Speaker: The question is·

'That Clause 5 stand part of the Bill'.

The motion was adopted,

Clause 5 was added to the Bill.

Clause 6.

Mr. Speaker. The question is

"That Clause 6 stand part of the Bill."

The motion was adopted.

Clause 6 was added to the Bill.

Clause 7.

Sri Basava Maniah: Sir, I am not moving my amendment.

Sri. P. Satyanarayana: I beg to move.

"Add the following items after item 32:

Item 33.	Paddy	Single point at the last transaction before going outside the State by any body including the cultivators.	5 Naya Paise in the Rupee.
Item 34.	Rice		
Item 35.	Millets		
Item 36.	Pulses		

The Andhra Pradesh General Sales Tax Amendment Bill, 1958.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:— అధ్యక్షా ! మేముపెట్టినసవరణలోవి గాకుండా, ఇంకాకొన్నివస్తువులు వారు add చేశారు కాబట్టివారి సవరణ సక్రమమైనది కాదని నా అభిప్రాయము.

శ్రీ పి సత్యనారాయణ:— గవర్నమెంటు ఒక షెడ్యూలుకు సవరణలుపెట్టిన తర్వాత, ఆ షెడ్యూలు చర్చకువచ్చినతర్వాత ఆషెడ్యూలుపై ఇంకాఏవైనాసవరణలు పెట్టుకోవచ్చునన్నది సాంప్రదాయమేకదా?

Dr. B. Gopala Reddy : I do not think so Sir నేము, పెట్టిన వస్తువులు గాక సభ్యులుయింకా కొన్నివస్తువులు add చేయకూడదు.

Sir P. Satyanarayana : Those articles also come within Schedule 2

మిస్టర్ స్పీకర్.— మంత్రిగారు షెడ్యూలు 2 టచ్ చేశారు.

So, I am sorry. I cannot agree with the hon. Minister

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—షెడ్యూలురెండులో, 39 ఆర్టికల్సువుంటే, ఇంకో 39 ఆర్టికల్సు add చేయవచ్చునన్నమాట.

శ్రీ పి సత్యనారాయణ:— అమెండమెంటులు రైటండి.

మిస్టర్ స్పీకర్.— అయితే ఒక విషయమున్నది. "Add the following items after item 32". అన్నది బాగానేవున్నది. దానిని మూవ్‌చేయటానికి నాకేమీ అబ్‌జక్షన్‌లేదు. "5 naya Paise in the Rupee" చేర్చమంటున్నారు ఇది వరకు 3 నయాపైసలు ఉన్నది............

శ్రీ పి. సత్యనారాయణ:—రెండవషెడ్యూలులో 32 ఆర్టికల్సుఇచ్చారండి. ఈ 32 ఆర్టికల్సుకు description of goods, point of levy, rates of tax అని మూడు కాలమ్సు ఇచ్చారు ఈమూడు కాలమ్సుకు మేము అమెండ్‌మెంట్సు పెడుతున్నాము. 32 ఆర్టికల్సుతర్వాత ఇంకో నాలుగు ఆర్టికల్సు చేరుస్తూ వాటికి 'point of levy' define చేయమని 'rate of tax' define చేయమని మా సవరణ ఉన్నది.

మిస్టర్ స్పీకర్.—మీరు చెప్పిన paddy, rice లపై ఇదివరకు 3 నయాపైసలు టాక్సువున్నది. అది 3 వ షెడ్యూలులో ఉన్నది. దానిని మీరు 5 నయాపైసలు చేయమంటున్నారు. దానికి గవర్నర్‌గారి పర్మిషన్ ముందు తీసుకోవలసిఉన్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, మీ పర్మిషన్‌తో 5 నయాపైసలను 2 నయాపైసలను చేసుకొంటున్నాము.

మిస్టర్ స్పీకర్:—పర్మిషన్ ఇచ్చే అధికారము నాకు లేదు. హవుస్‌కు కూడా ఆ అధికారం లేదు.

సభ్యులు ఎక్కువ పన్ను అడుగుతున్నారు గనుక, గవర్నర్ పర్మిషన్ అందుకు కావాలి గనుక, I am ruling it out of order.

శ్రీ పి. సత్యనారాయణ.—అధ్యక్షా, దాని మీద నాకు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉన్నదండి. 5 నయాపైసలు పన్నువేస్తే, పన్ను పెరుగుతుంది గనుక గవర్నర్ శాంక్షన్ కావాలంటున్నారు. షెడ్యూల్ 3 లో మూడు నయాపైసలు ఉన్నది. కాబట్టి, షెడ్యూల్ రెండులో పన్ను పెంచటం లేదు.

మిస్టర్ స్పీకర్:—అదికాదు. ఇక్కడ పూర్వము వీటిపైన 3 నయాపైలు పన్ను ఉన్నది. ఇప్పుడు దానిని మీరు 5 నయాపైసలు చేయమంటున్నారు

శ్రీ పి. సత్యనారాయణ —అధ్యక్షా, మీ పర్మిషన్‌తో 5 నయాపైసలను, 2 నయాపైసలు చేసుకొంటున్నాము.

మిస్టర్ స్పీకర్:—పర్మిషన్ ఇవ్వటానికి నాకు అధికారం లేదు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు:—అది కాదండి. దీనిని ఇంకోక్లాజు క్వాలిఫై చేస్తోంది గనుక పన్ను తగ్గుతుందని చెబుతున్నాను. "Single point at the last transaction before going outside the State by any body including the cultivators."

అని ఉన్నది కావాలంటే మంత్రిగారి దగ్గర లెఖ్ఖలుఉంటే చూపించమనండి.

డాక్టర్ బి గోపాలరెడ్డి:—అధ్యక్షా, మీరు రూలింగ్ ఇచ్చారు.

So, let us go to amendment No 11.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు:—దాంట్లో పర్చేజు టాక్స్ అని పెట్టారు. దానివల్ల కొని కోట్లు వస్తుంది. దానిని తగ్గించటానికి మేము దీనిని వేయమంటున్నాము. మేము పెంచుతున్నది లేదు. ఆదాయం ఎక్కువ వస్తుందని అనుకోవద్దు.

మిస్టర్ స్పీకర్:—ఇందులో కొత్త ఐటమ్సు మీద పన్ను వేయటానికి అధికారం ఉన్నదా ? షెడ్యూల్ మూడులో ఈ ఐటమ్సుకు కొంత పన్ను ఉన్నది. ఆ పన్నును తీసివేయండని మీరు అనటానికి నాకు అభ్యంతరం లేదు. కాని ఏమీ పన్ను లేనివాటిని తీసుకు వచ్చి వీటి మీద కూడ పన్ను వేయండని అంటున్నారు. దానికి మీకు అధికారము లేదు. అందుకు గవర్నర్ పర్మిషన్ కావాలి.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు:—షెడ్యూల్ అంతా ఒకటిగానే మనం కన్‌సిడర్ చేయాలి. The schedule as a whole is one.

మిస్టర్ స్పీకర్:—అట్లా అనటానికి వీలు లేదు. I cannot accept it.

The Andhra Pradesh General Sales Tax Amendment Bill, 1958.

శ్రీ పి. సత్యనారాయణ:—అధ్యక్షా, ఇందులో మనము ఇప్పుడు పదియవ సవరణను గురించి చర్చిస్తున్నాము. కాని అది independent గా తీసుకుని మీరు దానికి ఒక decision ఇస్తున్నారు. దానిని independent గా మీరు తీసుకోవడము న్యాయము కాదు. దీనితోబాటు 18 వ సవరణ కూడ ఉన్నది. రెండు ఒకదానికొకటి Connected గా ఉన్నవి. గనుక ఈ రెంటిని చేర్చి మీరు decision ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—ఈ విషయములో నాకు ఒక్కటే point ఉన్నది. Schedule క్రింద కొత్త items ను తీసుకొని వచ్చి పన్ను వేయమని సవరణ పెట్టుతున్నారు. అలాంటివి పెట్టటానికి ప్రభుత్వమే గవర్నరు పర్మిషనుతో పెట్టాలి. గవర్నరు పర్మిషను లేకుండా private మెంబర్లు move చేయవచ్చునా ? అనేది point . తీసివేసే items వారు ఏవో చాలా ఇచ్చారు. అందులో ఇంకా నాలుగు కలపాలంటే నాకేమి ఆక్షేపణ లేదుకాని, ఇప్పుడు షెడ్యూలు III మనము ignore చేద్దాము. ఇక దాన్ని గురించి మాట్లాడవద్దు. Schedule III లో మీరు కొన్ని items తీసుకుని వచ్చి ఏదో సందర్భములో పన్నులు వేయమంటున్నారు. అదివేయటానికి గవర్నరు permission కావాలి గనుక వారి permission లేకుండా మీరు సవరణపెట్టారు గనుక, ఇది నేను out of order అని రూలింగు ఇస్తున్నాను. ఇక దాని మీద చర్చ అవుతున్నాను. I am going to the next point.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, ఇప్పుడు 18 వ సవరణ తీసుకోండి. అది గూడ చర్చించబడుతుంది.

మిస్టర్ స్పీకర్:—లేదు. నేను తీసుకోను. Schedule I, II తప్ప Sehedule III ను నేను ఇప్పుడు తీసుకోను.

శ్రీ బి. జి. యమ్. ఎ. నరసింగరావు (కణితి):—11 వ నెంబరు గల సవరణకూడ అట్లాగే out of order అవుతుందండి. 1/2 నయాపైస అన్నదాన్ని 1/4 నయాపైస చేయమంటున్నారు.

Mr. Speaker : Yes, It is also out of order.

Sri Pillalamarri Venkateswarlu: Sir, I beg to move

In item 16 (b) of sub-clause (vi) of clause 7, for the entry '3 naya paise in the rupee' the entry '1/2 naya paise in the rupee shall bs substituted'.

Mr. Speaker: Motion moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, కిరసనాయిలు మీద టాక్సు తగ్గించమని మేమునవరణపెట్టాము. ఇందులో 3 N.P. లు అని ఉన్నది. దీనిని 1/2 నయాపైసా చేయమంటున్నాము. సాధా

రణముగా లక్షి చోట్ల యీ రోజున Electricity విస్తృత పరచబడియున్నది అది ఏదో డబ్బు ఉన్న వారు ఉపయోగించుకుంటున్నారు. ఇక కిరసనాయిలు పేద వాళ్ళు ఉపయోగిస్తున్నారు. ఎక్కువ పన్నువేస్తే వాళ్ళ భరించలేరు. పూటకు తిండికి గతిలేని వాళ్ళు ఏదో పూరి గుడిశలలో నివసించేవాళ్ళు ఈ కిరసనాయిలు ఉపయోగిస్తారు. అందువల్ల 3 N. P. Tax వేయుడము న్యాయము కాదు 1/2 నయాపైసా చేస్తే, పేదవాళ్లందరికి సహాయము చేసినట్లు అవుతుంది. ఈ సవరణను మంత్రిగారిని ఒప్పుకోమని కోరుతున్నాను

(Sri S. Ranganatha Mudalıoar in the chair)

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—బొత్తుగా బీదవాళ్ళ కిరసనాయిలు కాకుండా, వేపనూనె, ఆముదము వాడుకుంటారు. బాగా డబ్బుఉన్న వాళ్ళు కూడ కిరసనాయిలు ఉపయోగిస్తున్నారు గనుక, దీని మీద టాక్సు తగ్గించటానికి వీలు లేదు. ఈ సవరణను నేను ఒప్పుకోవడము లేదు.

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి).—ఈ నాడు వేప నూనె, ఆముదము ఎవ్వరు ఉపయోగించడము లేదు. అది ఎప్పుడో పూర్వకాలమునాటి మాట.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—అది దేశ వస్తువు గనుక, పేదవాళ్ళు ఇప్పటికినీ ఉపయోగిస్తున్నారు.

శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం జనరల్) :—అధ్యక్షా, కిరసనాయిలు పేదవాళ్లే చాలా మంది ఉపయోగిస్తున్నారు. నిజమేకాని, వేపనూనె, ఆముదము వాడకము ఈ రోజులలో తగ్గి పోయింది. ఈ సవరణను మంత్రిగారు ఒప్పుకుంటే, ప్రభుత్వానికి పెద్ద నష్టము ఏమీ ఉండదు. కాబట్టి ఈ సవరణను ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను.

Mr. Chairman: The question is:

In item 16 (b) of sub-clause (vi) of Clause 7, for the entry "3 naya paise in the rupee", the entry "1/2 naya paise ın the rupee' shall be substituted.

The motion was negatived.

Sri Pillalamari Venkateswarlu: Sır, I beg to move:

"In item 5 for the entry "9 naya paise in the rupee" in column 3 the entry "6 naya paise in the rupee' shall be substituted.

Mr. Chairman: Motion moved:

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, బనియనుల మీద ప్రభుత్వమువారు రూపాయికి 9 నయాపైసలు టాక్సు వేస్తున్నారు. ఇది చాలా ఎక్కువ గనుక దీనిని తగ్గించాలనిఅంటున్నాను. 9 నయాపైసలను ఆరు నయాపైసలకైన తగ్గించమని సవరణ పెట్టాము. మేము ప్రతి సవరణకు ఉపన్యాసము ఇచ్చినట్లే దీనికి గూడ ఉపన్యాసము ఇచ్చి ప్రయోజనము లేదు. కాబట్టి మంత్రిగారు దీని విషయములో

కొంత పునరాలోచించి ఆరు నయాపైసలకు తగ్గిస్తే మంచిది గనుక తగ్గించమని, ఈ సవరణ ఒప్పుకోమని కోరుతున్నాను.

శ్రీ బి శంకరయ్య—అధ్యక్షా, ఈ బనియనులు అనేది సాధారణముగా పేదవాళ్లే ఎక్కువగా ఉపయోగించుకుంటూ ఉంటారు భాగ్యవంతులు వాడడము చాలా అరుదు. భాగ్యవంతులు Super fine cloth వాడుకుంటారు గాని ఈ బనియనులు ఎక్కువగా వాడరు. ఈ బనియనులు సాధారణముగా గుడ్డతో తయారు చేస్తారు. కాబట్టి దీని మీద ఎక్కువ tax వేయడము న్యాయము కాదు. ప్రభుత్వానికి ఎక్కువగా tax మూలముగా డబ్బు రాబట్టాలంటే భాగ్యవంతులు బనియనులకు బదులు వాడబడే Super fine cloth మీద వేసి, బనియనుల మీద తీసుకోవాలన్న డబ్బును, అందులో సంపాదించటానికి ప్రయత్నిస్తేమంచిది. కాబట్టి కనీసము యీ సవరణనుఅయినా మంత్రిగారు ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి—బనియలు ఉపయోగించేది ఎక్కువగా భాగ్యవంతులే గనుక దీని మీద tax తగ్గించటానికి వీలులేదు. అందువల్ల యీ సవరణను నేను ఒప్పుకోవడము లేదు.

Mr. Chairman: The question is:

In item 5 for the entry "9 naya paise in the rupee" in column 3, the entry '6 naya paise in the rupee' shall be substituted.'

The motion was negatived.

Sri Pillalamarri Venkateswarlu : Sir, I beg to move.

In item 6 for the entry '5 naya paise in the rupee' in column 3, the entry '3 naya paise in the rupee' shall be substituted.

Mr. Chairman : Motion moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—అధ్యక్షా: అగ్గిపెట్టెల మీద 5 N. Ps. పన్ను వేస్తున్నారు. మేము సవరణ పెట్టినను ఎంత సేపు చెప్పినా పేదవాళ్ళు: భాగ్యవంతులు అనే మాట్లాడల్సి ఉన్నది. భాగ్యవంతులు వాడే వస్తువుల మీద పన్ను వేయటానికి మంత్రిగారికి ఇష్టములేదు. ఎంతసేపటికి ఆయన దృష్టిలో పేదవాళ్లే కనబడుతూ ఉంటారు. పేదవవాళ్ల మీద పన్ను వేస్తే వాళ్లు ఎట్లాగైనా ఆ వస్తువుల అవసరము కొద్దీ పన్ను కట్టికొనుక్కుంటారని కాబోలు పేదవాళ్లను వారు విడవడములేదు. అగ్గిపెట్టెలమీద tax తగ్గించమని మా ఉద్దేశ్యము. మంత్రిగారు ఈ సవరణను ఒప్పుకోమని కోరుతున్నాము.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—అగ్గి పెట్టెలు ఎక్కువగా చుట్ట: బీడీ: సిగరెట్లు త్రాగేవారేఉపయోగిస్తారు. గనుక ఈ సవరణను నేను ఒప్పుకోను. బిల్లులో ఉన్నదే ఉంచడము మంచిది.

Mr. Chairman: The question is:

"In item 6 for the entry "5 naya paise in the rupee" in column 3, the entry "3 naya paise in the rupee' shall be substituted.'

The motion was negatived.

(5)

The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1958

Sri Pillalamarri Venkateswarlu: Sir I, beg to move
":Delete item 9'.

Mr. Chairman: Motion moved

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —అధ్యక్షా: వంట చెరుకు మీద పన్ను వేయడము ఎంత మాత్రము మంచిది కాదు దీనిని పేదవాళ్లు ఎక్కువ ఉపయోగిస్తారు. భాగ్యవంతులు, బొగ్గు, Electricity, వంట చెరుకు బదులు ఉపయోగిస్తున్నారు ఇప్పుడు యీ tax వేయడమువల్ల పేదవాళ్లకే దెబ్బ. ఈ సవరణ మంత్రిగారు ఒప్పుకోక పోతే, మేము దీనిని ఓటుకు పెట్టినప్పుడు తప్ప కుండా Division కోరుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ బి శంకరయ్య:—అధ్యక్షా: వంట చెరుకు పేదవాళ్ల దగ్గరనుంచి భాగ్యవంతులదాకావాడు కునే వస్తువే ఎంత పన్ను వేసినను, భాగ్యవంతులు భరించగలరు. పేదవాళ్లు భరించ లేరు ఈ tax సాధారణ ప్రజం మీదనే ఎక్కువగా పడుతుంది. గనుక ఈ tax ను తగ్గించడానికి నా సవరణ ఒప్పు కోమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గోపిడిగంగారెడ్డి (ముథోల్) .—అధ్యక్షా, వంట చెరుకు మీద పన్నువేస్తే ప్రపంచములో ఎవ్వరు కూడా తప్పించుకోలేరు. కాని మంత్రిగారు పేదవాళ్ల ఆర్థికస్థితి గమనించాలంటాను. భాగ్యవంతు లకు యీ రోజులలో ఎక్కడ చూచినా బొగ్గు, Electric Stove వగైరాలు ఉపయోగించు కొని ఈ వంట చెరుకు కొనడమునుంచి తప్పించుకొనే అవకాశము ఉన్నది. కాని పేదవాళ్లు బొగ్గు కొనుక్కోలేరు. Electricity అసలే ఉండదు. కాబట్టి పేదవాళ్లు వంటచెరుకు కొనుక్కొని తీరాలి. ఏ విషయములో చూచినా Tax వేయడములో మంత్రిగారు పేదవాళ్లను ఎందుకు విడవదలచు కోలేదో నాకు అర్థము కావడము లేదు. వారు ఏ పన్ను తలపెట్టినా, అది పేదవాళ్లనేఎక్కువగా బాధించు చున్నది. డబ్బు కలవాళ్లు ఎట్లాగైనా భరిస్తారు. ఇక పేదవాళ్ల సంగతి ఏమిటి ? పోతే ఎవరో నాబోటి వాళ్ళు, అపక్వ ఆహారము భుజించేవారు యీ వంట చెరుకు కొనుక్కోక పోవచ్చుగాని, సామాన్యముగా పేద వాళ్లే ఎక్కువగా కొనుక్కోవలసి యున్నది. కాబట్టి మంత్రిగారు పేదవాళ్ల మీద కొంచెము దయ ఉంచి ఈ టాక్సును తగ్గించమని కోరుతూ, ఈ సవరణను ఒప్పుకోమని కోరుతున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి—ఈ వంట చెరుకు విషయములో ఇదివరకు దీనికి Multi point tax ఉండేది. అలాంటిది ఇప్పుడు single point tax గా మార్చి , దీని మీద 2 నయాపైసలు మాత్రమే పన్ను వేస్తున్నాము తక్కిన వాటిమీద అంటే Foreign Liquor వగైరాల మీద 9 నయా పైసలు మొదలు 25 నయాపైసలు వరకు tax వేస్తున్నాము. పేదవాళ్ళు పేదవాళ్లు అంటే, వాళ్ళు పల్లెలలో ప్రక్కన ఉన్న ఏ అడవికో, ఏ చిట్టడివికో పోయి కట్టె, కంప తెచ్చుకుంటారు. వాళ్ల వంట చెరుకు ఎక్కువ కొనుక్కోవలసిన అవసరముండదు. కాబట్టి ఈ 2 నయాపైసలు అనేది కేవలము పేదవాళ్ల మీదనే పడదు. సామాన్య ప్రజలు, భాగ్యవంతులు, వాడుకునే వారందరి మీద పడుతుంది కాబట్టి ఈ పన్ను వేయవద్దు అనడము న్యాయము కాదు. కొంత మంది పేద వాళ్లే Fire wood Depots పెట్టుకొని లక్షలు సంపాదించి భాగ్యవంతులయ్యారు. అలాంటి వాళ్ల మీద కూడ పడుతున్నది. అలాంటి వారిమీద వేయవద్దని అంటే న్యాయము కాదు.

ఇప్పుడు గుంటూరులో కొంత మంది Fire wood Depots పెట్టుకుని లక్షాధికార్లు అయ్యారు. అలాంటి వారి మీద వేయ వద్దని అంటే ఎట్లా ? వాళ్లందరు ఎక్కడో forest Contractors గా ఉన్నారు వాళ్లు Fire wood Depots పెట్టుకున్నారు గనుక, Fire wood లని ఉన్నది గనుక వాళ్ల మీద వద్దు, జొన్న మీద, రాగుల మీద, మినుములు వగైరాల మీద వేయండి అంటున్నారు రాజమండ్రిలో Bamboos కలప, వగైరాలు పెట్టుకొని, Fire wood Depot పేరుతో వ్యాపారము చేస్తున్నారు. అలాంటి వారి మీద 2 నయాపైసలు tax వేయడము మంచిదే గనుక, యీ సవరణను వెంకటేశ్వర్లు గారు, with draw చేసుకుంటారని నమ్ముతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు·—వెదురు, కలప, వగైరాలు పెట్టుకుని Fire wood Depots అని చెబుతారనిమంత్రి గారి అనుమానము ఉంటే , Fire wood అనే మాటను Define చేయండి· అది ఒక రాజీ మార్గముగా ఆలోచించండి.

డాక్టర్ బి. గోపాలరెడ్డి. —నిప్పులో ఏదైనా పెట్టవచ్చు. వెదురు మాత్రమే కాదు కలపే కాదు. ఏదైనా ఉపయోగించవచ్చు కాబట్టి ఈ డిపోలో ఉన్నదంతా Fire wood యే నని అంటారు కాబట్టి అది అంతా ప్రయోజనము లేదు. అందువల్ల ఈ సవరణను నేను ఒప్పుకోవడము లేదు.

Mr. Chairman: The question is:

Delete item No, 9

The motion was negatived.

Sri V.K. Naik· (Sultan bazar) Sir, I beg to move

"Delete sub-clause (iii) of Clause 7.'

Mr. Chairman· Motion moved.

Sri V.K. Naik: Mr. Chairman, here is an amendment which affects the trade of bullion and some articles prepared out of it. Both the amendments are not, as has been advocated by our Finance Minister, have any consequential taxes which must have arisen due to the Central Government's change in their policy. Here is a tax which I think, if records were to be looked into, while making a reduction in tax, has given additional revenue or additional income to the Government Earstwhile in Hyderabad, it was taxed at Rs. 1-9-0 and then the Andhra Government had reduced it to 2 per cent on bullion articles and 4 Np. in the rupee on gold bullion and its articles. Now it has been advocated that due to some anamolies, the tax has been made into a uniformity of half a naya paise in the rupee. What I plead is that when you have an additional income or revenue, when you have reduced the tax, there is no reason why you should now advocate for an incrsease in it and again see a change in the revenue. It is only six months back that you have already gone into it and

made a change in the rate of taxation and that rate of taxation has resulted in an additional revenue to the Government. In your speech you said that the Madras and Kerala Governments have been pressing for it and therefore you would like to have it. I would also like to show that one tola of gold in Bombay may cost you Rs. 100 or Rs. 100-5-0, whereas it would be Rs. 102 in Hyderabad and Rs. 104 in Madras. The rates would not be equal or uniform in all the States. There will be slight difference in the States and this trade generally does not give equal trading at all or uniformity in all the States. So. similarly, the profit also for the mercantile community or the slights difference that exists is As. 2 per tola. For such a slight difference of As. 2 per tola, if you charge As. 8, that would mean that the trade will have some adverse affect. Not to have any adverse affect or not to tempt the people or the traders to resort to bad habits, I would prefer that we consistently keep up with the same practise which has been with us, after the Andhra Pradesh came into being. Let the other Governments initiate the tax if they like. For example, Bombay is not initiating this. The moment there is any change in the taxation by this Government, naturally the trade will divert into the borders of Bombay Government and then to the twin cities. Apart from anything else, my own advocacy in pressing this amendment is that the Government would gain if they keep up to the existing practice and there is no such necessity for us. Because Madras Government or Kerala Government wants, that there should be an uniformity, we should not take it up. Let them initiate, let the Bombay Government initiate, and change in their taxation, or let the Central Government say that there should be uniformity for all the States, then there is some idea or meaning in having a change for us also. Why should we be a target to be said that we initiated and say let others copy. We do not know what change they would bring tomorrow. Not having any affect on the policy of the Central Government and not being a source of additional income to the present Government of Andhra Pradesh, but on the other hand adversely affecting the trader as a class, I feel that the Government would rather accept this amendment to the best interests of the consumers, traders and the revenue which the Government derives.

శ్రీ టి. జాలయ్య (గుంటూరు):— అధ్యక్షా, వర్తకుడనైన నేను మాట్లాడబోయేసరికి "కమ్యూనిస్టు సభ్యులఅభిప్రాయం కావాల"ని ఆర్థిక మంత్రిగారు అంటున్నారు. నేనుపన్నులు తగ్గించమని అడుగుతానేమోననే ఉద్దేశంతో కమ్యూనిస్టు సభ్యులు వర్తకులపై పన్నులు పెంచమని చెబుతారు కనుక ముందుగానే కమ్యూనిస్టు సభ్యుల అభిప్రాయం కావాలంటున్నారు నాకు చాలా సంతోషంగా ఉన్నది.

రూపాయలు 0—4—0 నుంచి రూపాయలు 0—8—0 వరకు పెంచితే ప్రభుత్వ లెక్కలలో అంకెలు కనబడుతాయి తప్ప ప్రభుత్వ ఆదాయం మాత్రం ఏమీ పెరగదని నా అభిప్రాయం. కాని రూ లు 0—8—0 వరకూ పెంచినందుకు నేను నిన్నటి ఉపన్యాసంలో మంత్రిగారిని అభినందించాను. కాని, తీరా విచారిస్తే దీనివల్ల కష్టాలున్నాయని తెలిసినందువల్ల ఇప్పుడు మాట్లాడ వలసి వచ్చింది. బంగారం తులం రూ లు 100, రూలు. 103, రూలు. 104 ఖరీదు ఉంటుంది. రూలు. 0—8—0 పన్ను కట్ట వలసివస్తే లెక్కలు వ్రాయకుండా బొంబాయినుంచి హైదరాబాదుకు తెచ్చుకోవడం చాలా సులభం . ఇక్కడ మారకం అయిపోతుంది బొంబాయి తరువాత హైదరాబాదులోనే బంగారం ఎక్కువ ఖర్చు అవుతుంది. మద్రాసులో కూడా చాలా తక్కువ గుంటూరు ప్రాంతంనుంచి బంగారం ఎగుమతి చేయాలంటే బొంబాయిగాని, హైదరాబాదుగాని వేయాలితప్ప మద్రాసుకు పంపేవారుఎవ్వరూ ఉండరు. ఇటువంటి పరిస్థితులలో రూ లు 0—8—0 వరకూ పన్ను పెంచినట్లయితే అనేక వేల తులాల బంగారం పైకి పోయే అవకాశం ఉన్నది ఇదివరకు ఉన్న ప్రకారం రూ లు. 0—4—0 ఉంచితేనే ఎక్కువ ఆదాయం వస్తుందని నా అభిప్రాయం. ఇదివరకు నైజాం ప్రభుత్వముతో ఏదో ఒక వస్తువు మీద రూలు. 1—0—0 పన్ను ఉండేదట. దానిని రూలు 3—0—0 కు పెంచినారుట ఒక రూపాయి ఉన్నప్పుడు ఒక కోటి రూపాయలు ఆదాయం వచ్చేది, 3 రూపాయలు చేస్తే 30 లక్షల రూపాయలే వచ్చిందట. అందువల్లరేటు పెంచిన కొంది ప్రభుత్వానికి నష్టంవస్తుంది. వర్తకులు పన్నులుఎగగొట్టాలనే అభిప్రాయంతో ఉంటారు. కాబట్టి రూలు 0—4—0 ఇప్పుడున్నట్లుగానే ఉంచితే బాగుంటుందని నా అభిప్రాయం.

వెండి , బంగారం వస్తువుల పైన నూటికి రూలు 1—9—0 చొప్పున ఆ మధ్యన ప్రభుత్వం వారు పన్ను వేశారు. ఇప్పుడు ఈ పన్నును 4 అణాలు చేయక, 8 అణాలే ఉంచేటట్లయితే, యిది వరకు 1—9—0 చొప్పున వేసిన పన్నును మురలా యిప్పించవలసినదిగా కోరుతున్నాను. లేకపోతే వర్తకులకు చాలా నష్టం కలుగుతుంది. వర్తకులను బాధించకుండా మురలా యిప్పించేందుకు ఏర్పాటు చేయాలని కోరు తున్నాను. మేము ఎన్ని చెప్పినప్పటికిన్నీ ఆర్థిక మంత్రిగారు వర్తకుల వంక చూడరు. వారు ప్రభుత్వానికి డబ్బు యిస్తున్నారు, కాని ఆర్థిక మంత్రిగారికి వారి మీద కరుణ లేకుండా ఉన్నది. భగవంతుడు వారికి వర్త కుల మీద కరుణ కలుగ జేయాలని, వర్తకులకు మేలు చేయాలని ప్రార్థిస్తున్నాను. 8 అణాలను 4 అణాలు చేసినట్లయితే, యిదివరకు రూలు 1—9—0 చొప్పున వసూలు చేసినది మురలా యివ్వనక్కర లేదు' 8 అణాలు ఉంచినట్లయితే మాత్రం రూ. 1—9—0 చొప్పున వసూలు చేసిన దానిని refund యిప్పించేందుకు order వేయాలని కోరుతూ విరమించుకొంటున్నాను.

శ్రీ టి. జి. తిమ్మయ్యశెట్టి (కోలార్):—అధ్యక్షా, ఈ యూనియన్ అంక్స్పెషన్ విషయంలో మొన్ననే చెప్పినాను. ఇప్పుడుకూడా ప్రజాభిప్రాయం కనుక్కుంటే అదే ప్రకారంగావుంది. 0—4—0 ను 0—8—0 కు పెంచితే లంకె మాత్రం కనుపిస్తుంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గి పోతుందిగాని ఎక్కువయే అవకాశంలేదు. అందులో వెండి సామగ్రి సామాన్య ప్రజలువాడే పదార్థములు. లక్షాధికార్లు' కోటీశ్వరులు వాడునదనే interpretation యివ్వనక్కరలేదు. మొదటి మాదిరిగా 0—4—0 వుంచి వెండి సామాను సామాన్య ప్రజలు వాడుకునేదే అనే interpretation యిప్పించాలి. ఇదివరలో వీటిని luxury articles క్రింద interpret చేసి assessment చేశారు.అది సరైనది

కాదు కనుక తగ్గించి refundయిప్పించడమే కాకుండా 0—4—0 మాత్రమే ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

Sri T V Raghavulu (Kovvur Reserved) Mr Speaker, Sir. I rise to support the amendment that stands in the name of hon. Sri V.K. Naik.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు—తెలుగులో చెప్పండి ఇంగ్లీషు అర్థం కావడం లేదు.

Sri T Veeraraghavulu: I shall have to speak in the language I choose, Sir

Mr. Chairman: Hon Sri Pillalamarri Venkateswarlu understands English. He spoke very often in English in the Madras Legislative Assembly Let Hon. Sri Veeraraghavulu may speak in English.

Sri T. Veeraraghavulu. Thank you, Sir.

As a matter of fact, in this connection, may plea is that we should take into account the human nature. We have been going on multiplying the rates of tax in several fields, but when we go on multiplying the taxes, they are going on in the opposite direction. For instance, if we carefully go into the record sheet as reagrds the volume of business especially in the filed of gold, bullion, etc, you will see that higher the rate of tax, the lower is the volume of business done. So, if you go on multiplying it by '2', they go on dividing it by '4'. Therefore, human nature being what it is, I recommend that the rate of 4 annas per tola should be allowed to continue as it is, and I feel that the proposed enhancement of 8 annas per tola may be very hard...

Dr. B. Gopala Reddi: It is not 'per tola'. The proposal is 8 annas for Rs. 100.

Sri T. Veeraraghavulu Even if it is for Rs. 100, I am afraid it may not be conducive atleast in the interests of the State and I do not think it will augment the revenues of the State.

I hope the Government will consider the question with a sympathetic heart and see that the rate of 4 annas stands as it is.

Thank you, Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మా దగ్గర లెక్కల వివరాలు యేవీలేవు. మొట్ట మొదట శ్రీ జాలయ్యగారిని అడిగాము. "వేయ నీయండి అని వారన్నారు. వర్తకులేవేయ మంటున్నారు కనుక వేస్తేనే బాగుంటుందనే అభిప్రాయానికి వచ్చాము. ఆ విధంగావేస్తే యీ trade అంతా divert

అవుతుందా అనేది ప్రభుత్వం ఆలోచించవలసిన విషయం ఇది ఆ శాఖ వారు లోతుగా ఆలోచించవలసిన విషయం . ధనవంతులు కొనుక్కునే నగలపై పన్ను వేయడానికి అభ్యంతరం లేదు ఈ విషయములన్నీ ఆలోచించాలి. మా దగ్గర పూర్తి వివరాలు లేవు కనుక ఏ అభిప్రాయము చెప్ప దలచుకోలేదు

శ్రీ బసవమానయ్య —అభిప్రాయం చెప్పమంటున్నారు కాని చెప్పినది ఒప్పుకుంటారా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి —శ్రీ వెంకటేశ్వర్లుగారి అభిప్రాయం యేమిటో తెలుసుకోవాలి. ఇప్పుడు చాలమంది గౌరవ సభ్యులు మాట్లాడారు మేముకూడా చాలా దీర్ఘంగా ఆలోచించినాము. జ్యూయలరీ గురించి మదరాసులో నుంచీ క్రిందా మీద పడుతున్నాం. సాసర్లు, కప్పులు వంటివి జ్యూయలరీకాదు.

శ్రీ టి జి తిమ్మయ్యసెట్టి·—ఇది క్రొత్త interpretation.

డాక్టర్ బి. గోపాలరెడ్డి·—క్రొత్తదైనా న్యాయమైన interpretation కాదనుకొని 1/4% వేస్తూ, Compromise గా అంతా కలిసి 50 నయాపైసలు బాగుంటుందని వేశాము. ఇటీవల మదరాసు ప్రభుత్వం వారు డిసెంబరు 13వ తేదీని జాబు వ్రాసినారు. అది శ్రీ వెంకటేశ్వర్లు గారుకూడా వింటే బాగుంటుందనుకుంటున్నాను అది ఈ విధముగా వుంది

'In the Madras, Kerala and Mysore States, the rate of sales-tax on bullion and specie is 1/2%. It has been suggested that it would be desirable if the Government of Andhra Pradesh also falls in line with the neighbouring States referred to above and increases the rate of salestax on bullion and specie from 1/4% to 1/2%. I am directed to request the Government of Andhra Pradesh to consider the suggestion and to communicate their decision to this Government at an early date.'

శ్రీ పి. సత్యనారాయణ.—బొంబాయిలో రేటు ఎంత ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—నా దగ్గర వివరాలు లేవు. అయినప్పటికీ మదరాసు ప్రభుత్వంవారు కోరుతున్నారు. మేము అందరము కలసి వారిని కోరవచ్చును కదా ?

When the four South Indian States have come to one agreement, we can all address the Bombay Government also to increase it to 1/2%.

శ్రీ కె. యల్. నరసింహారావు:—బొంబాయి ప్రభుత్వం, మదరాసు ప్రభుత్వంనుంచి వారు ఒప్పుకున్నట్లు వచ్చిన తరువాత, ఈ సవరణలు పెట్టవచ్చు కదా.

శ్రీ వి. కె. నాయక్:—బొంబాయి ప్రభుత్వాన్ని అడిగిన తరువాత యిది చూడవచ్చును కదా.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—బొంబాయి ప్రభుత్వాన్ని అడిగే ముందు దీనికి జవాబు చెప్పాలి. కాబట్టి చెబుతున్నాను. సికిందరాబాదు నుంచి ఈ వ్యాపారం బొంబాయికి పోతుందేమోనని శ్రీ వాసుదేవనాయక్‌గారి భయం. ఆ విషయం మా శాఖోద్యోగులు చర్చించారు. ఇది light-hearted

గా చేసినది కాదు. ఒక సంవత్సరం చూద్దాం. Trade divert లవుతున్నదనే అనుమానం వేస్తే తరువాత ఆలోచించుకోవచ్చు. ఇట్లా ఉంచితేనే మంచిది శ్రీ తిమ్మయ్య సెట్టిగారు, శ్రీ వాసుదేవ నాయక్‌గారు, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఈ విషయంలో అప్రమత్తతగా ఉండరు. వారి దగ్గరకు representations వస్తూంటాయి. నాటికి 0—4—0 నుంచి 0—8—0 లకు పెంచడంవల్ల, ఈ వ్యాపారం యిక్కడనుంచి mirgrate అయిపోతుందనే సందేహం మాకులేదు. ఏదో 1%,2% అయితే వ్యాపారం mirgrate కావచ్చును 0—4—0 కోసం తమ వ్యాపారం ఇక్కడనుంచి మార్చుకోవలసిన అవసరం వుండక పోవచ్చును. దక్షిణాది రాష్ట్రాలన్నీ ఒకే తీరుగా వేస్తే మంచిదనే ఉద్దేశ్యంతో 1/2% పెంచినాము. అది అట్లా వుంచడం మంచిదని అభిప్రాయపడుతున్నాను.

We can always reconsider if the trade is adversely affected. Therefore, I request the movers of the amendments to kindly withdraw their amendments. I can give a guarantee that we will certainly go into the question and see that the trade is not adversely affected because of this slight enhancement. On the other hand, I think it will give relief to all those people who are dealing in articles of silver and gold. They will have to pay 2 per cent as it is. Therefore, to equalise the whole thing 1/2 per cent is not un-reasonable and therefore, the amendments may be withdrawn.

Sri V.K. Naik : Will the Government accept a compromise that for silver and bullion the same rate of Rs. 2 should be continued and levy at the rate of 8 annas for articles that will be prepared or made of silver. bullon. gold, etc ?

Dr. B. Gopalareddi: We shall see about it. Let this Government proposal go through now. These suggestions also can be examined later. My own impression is that it cannot be bifurcated like that :—bullion at one rate and other articeles at one rate. It will not work in the same shop And administratively it may be inconvenient. Therefore it may not be feasible.

శ్రీ టి. జాలయ్య:—అధ్యక్షా, ఇదివరకు assessment చేసినవాటి విషయంలో యేమి చేస్తారు ? దీనికి retrospective effect వుంటుందా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి:— 1/2% కు retrospective effect వుండదు.

శ్రీ టి. జాలయ్య.—రూ. 0—4—0 వేసినది అనవసరంగా ఎక్కువ చేసినారు. కాబట్టి దానిని తగ్గించడానికి మంత్రిగారికి అధికారం వున్నది.

Dr. B. GopalaReddi: I will consider it sympathetically. We shall see about it. I am not giving any assurance. But I give the guarantee that it will receive my sympathetic consideration.

శ్రీ కె. యల్. నరసింహారావు—అధ్యక్షా, మద్రాసు గవర్నమెంటువారు వ్రాసిన ఉత్తరాన్ని మంత్రిగారు చదివారు. మన స్టేటులో పన్నులు పెంచమని మద్రాసు గవర్నమెంటు వారు సలహా ఇవ్వవలసిన అవసర మేమి వచ్చింది ? దానివల్ల మనకు కాని, వారికి గాని, ప్రత్యేకమైన లాభాలు వుంటాయా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి—బంగారం వంటి చిన్న వస్తువులను స్మగుల్ చేయటానికి వీలు వుంటుంది. U. P. గవర్నమెంటువారికి సాండల్‌వుడ్ గురించి వ్రాశాము. అక్కడ దానిపై tax లేదు. "లక్నోలో అత్తరులు తయారు చేస్తారు కదా ! శాండల్ వుడ్‌పై ఎందుకు పన్ను వేయరు ? why do you exempt it ?" అని అడిగాము. Administrative గా ఒకరికి ఒకరం సలహాలు ఇచ్చుకొంటూ వుంటాము.

They will examine it. They may accept it or reject it according to their convenience, but certainly we are entitled to address any Government on this matter.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు—గౌరవ సభ్యులు జాలయ్యగారు ముదరా ఇస్తారా ? అని అడిగారు. దానివల్ల మాకో అనుమానము కలుగుతున్నది. కొన్నవారినుండి వసూలు చేసినదంతా ముదరా ఇస్తే అది ఎవరికి వెళుతుందో నాకు తెలియటంలేదు.

శ్రీ టి. జి. తిమ్మయ్య సెట్టి—అలా వసూలు చేయలేదు. క్రొత్త ఇంటర్ ప్రిటేషన్ వచ్చింది కనుక ఒక C. T. O. మాత్రమే అట్లా అడిగారు. మిగతా C. T. O. లు ఎవరు వసూలు చేయలేదు. ఇవ్వాలనుకొంటే వారికి వచ్చిన లాభాలనుండి గాని, లేదా ఇంట్లోవున్న డబ్బును ఇవ్వాలికాని కన్స్యూమర్‌నుండి వసూలు చేయలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—ఎవరినుండి వసూలు చేశారు ? ఎవరికి ఇవ్వాలి ?

శ్రీ టి. జాలయ్య:—వసూలు చేయలేదు. వసూలు చేయకుండా అమ్మినవారి మీద పన్ను వేస్తున్నారు కాబట్టి Refund ఇవ్వమని అడుగుతున్నాము అలా వసూలు చేయకుండా, బిజినెస్ చేసినదాని మీద పన్ను వేయటానికి గవర్నమెంటు సిద్ధమవుతున్నది. అట్లా వేస్తే ముదరాఇవ్వమని మేము అడుగుతున్నాము.

డాక్టర్ బి. గోపాలరెడ్డి—వసూలు చేసినదీ, లేనిదీ Account Books చూస్తే తెలుస్తుంది. ఏమైన It will recive my sympathetic Consideration.

Sri V. K. Naik : In view of the fact that hon. Finance Minister is convinced that there are some delicacies in taxing these or in enhancing the rate on bullion and specie, and in view of the assurance that he has given on the floor of the House that he would look into the matter and give a sympathetic consideration, I beg leave of the House to withdraw both the amendments that have been tabled by me and hon. Sri Seethiah Gupta.

(The amendments were, by leave of the House, withdrawn)

Mr. Chairman : The question is.

'That Clause 7 (Schedule II) stand part of the Bill.'

The motion was adopted.

Clause 7 (Schedule II) was added to the Bill.

Clause 8 (Schedule III)

Mr. Chairman : Amendments Nos. 16 and 17 standing in the name of hon. Sri Pillalamarri Venkateswarlu are ruled out because they are asking for enhancement of the rate.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—అధ్యక్షా, Rule out చేయటానికి మీకు పూర్తి అధికారము వుంది. మంత్రిగారు డబ్బు లేదు అంటున్నారు గనుక డబ్బు ఇవ్వటానికి మేము సిద్ధంగా వున్నామని చెప్పుతున్నాను జనరల్ డిబేట్‌లో నేను చెప్పాను. మరల చెబుతున్నాను. మాంగనీసు, కోల్, ఐరన్ ఒర్ మొదలైన వాటిపై పన్ను ఎక్కువ చేయవలసిన అవుసరము వున్నది. ఇతర రాష్ట్రాలవారు, ఇతర దేశాలవారు తీసుకు వెళ్లే వాటిపై తక్కువ వేయటం, మన రాష్ట్రంలోని సామాన్య ప్రజానీకం ఉపయోగించుకొనే వాటిపై ఎక్కువ వేయటం జరుగుతోంది.

Dr. B. Gopala Reddy : Mr. Speaker, Sir you have ruled out the amendment.

Sri Pillalamarri Venkateswarlu:— No Sir,

కాబట్టి ఇతర దేశాలనుండి రావలసిన ఆదాయమును అరికట్టటం, మన ప్రజలపై ఎక్కువ వేయుటము సరైనపద్ధతి కాదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. దీని వల్ల నష్టం వస్తుందని అనుకోవటం పొరపాటు. ప్రొడక్షన్ కాస్టు పెరగదా అని మంత్రిగారు అడిగారు. కూలీలకు తిండి లేకుండా వారిని చంపితే గుడ్డ చాలాచౌకగా లభిస్తుంది. మనప్రజలను చంపి, తాతా, బిర్లావంటివారు చౌక ధరలకు లభింపచేసేటట్లుగా ఇతర దేశాలలో పోటీ చేయవచ్చును. అటువంటి 'థియరి' ని ఏ పార్టీ కూడా యీనాడు హర్షించదని నేను చెబుతున్నాను. కనుక ఈ విషయములో మన మంత్రి వర్గం కేంద్ర ప్రభుత్వముతో Fight చేయాలని, దానికి House లోని అందరి Backing వుందనే విషయం వారికి తెలియజేస్తూ ఈ Principle ను accept చేయాలని కోరుతున్నాను.

Sri Pillalamarri Venkateswarlu: I beg to move:

'Delete items 5 and 6'

Mr. Chairman: Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అధ్యక్షా, ఆహార పదార్థాలపై పన్ను వుండకూడదనే సూత్రాన్ని అనుసరించి దీనిని తెచ్చాము. గౌరవ సభ్యులు జాలయ్య, పట్నాయక్, తిమ్మయ్యసెట్టిగార్లకు సింథటిక్ కన్సిడిరేషన్ చూపిస్తామని మంత్రిగారు చెప్పారు. దానికి మాకు అభ్యంతరం ఏమీలేదు. దానిని శ్రీ రాఘవులుగారుకూడా సపోర్టు చేశారు.

డాక్టర్ బి గోపాలరెడ్డి.—వారు సపోర్టు చేయలేదనుకొంటాను ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—మా అభిప్రాయమును మేము చెప్పాము అటువంటి వాటిపై పన్ను లేకుండా చేయాలని చెబుతున్నాము. ఇది చాలా serious గా ఆలోచించవలసిన విషయము. దీని వల్ల 4 కోట్ల రూపాయలు ఆదాయం రావచ్చు కాని అంత రావటం లేదు. తక్కువ ధరకు ఇతర రాష్ట్రాల వారు కొనుక్కొని ఆ సుఖాన్ని వారు అనుభవిస్తున్నారు కాని మన ప్రజలు మన రాష్ట్రములోని బియ్యము ను ఎక్కువ ధరకు కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది ఆ సమస్య గురించి పై ప్రశ్నల సమయంలో వ్యవసాయ శాఖ మంత్రికి, ముఖ్యమంత్రికి చెప్పుకొన్నాము. లారీలలో హైదరాబాదునుండి మైసూరుకు, అక్కడనుండి బొంబాయికి గోవాకు అక్కడనుంచి పాకిస్తాన్‌కు కూడా మన రాష్ట్రములోని బియ్యము వెడుతున్నాయి. కాని అలా వెళ్ళటం లేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మంత్రిగారు స్వయంగా వచ్చినా లేదా వారి ఉద్యోగస్తులను పంపినా, మేము హైదరాబాదునుండి బియ్యమును తీసుకు పోయే లారీలను పట్టి ఇవ్వగలమని మీ ద్వారా మంత్రి వర్గానికి తెలియచేస్తున్నాను. మనకు రావలసిన డబ్బు రానీయకుండా లారీలు పోతుంటే పట్టుకొనే ధైర్యం కాని, స్థోమత కాని, మన ప్రభుత్వమునకు లేదు మీరు Rule out చేసిన క్లాజులో ఈ విషయమును మేము సూచించాము. మన ప్రజలు భరిస్తున్న అదనపు భారాన్ని ఇతర రాష్ట్రాలపై మోపాలని, మన రైతులు, మన బీద ప్రజలు కష్టపడి పండించే పంటను వారికే ఎక్కువగా అమ్మటం, ఇతర రాష్ట్రాలకుతక్కువగా అమ్మటం, కేంద్రప్రభుత్వమునకుగానీ రాష్ట్ర ప్రభుత్వమునకుగానీ న్యాయంలేదని నేను మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. Sales tax మన చేతులలో వుంది. అది లేకుండా చేయవచ్చు. ఈ విషయమై జాగ్రత్తగాను, తీవ్రంగాను మంత్రివర్గం ఆలోచించాలి. ప్రభుత్వ లెక్కలప్రకారం ఆదాయంలో 2, 3 కోట్లు నష్టం రావచ్చును. ఇతర రాష్ట్రాలకు పోయేవాటిపై పెంచితే మనకు కొంత తగ్గుతుంది. ఇప్పుడు మనకు రావలసిన సొమ్ము సరిగా రావటంలేదు. సక్రమంగా వసూలు చేస్తే ఇంకా ఎక్కువ రావటానికి అవకాశముంటుంది. కనుక మేము సూచించినట్లుగా మాంగనీస్, కోల్, ఐరన్ ఒర్ పై ఎక్కువ వేసి, మనకు వచ్చే నష్టాన్ని పూడ్చుమని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. భూ స్వామి అమ్ముకొనే దానికి పన్ను లేకుండా చేశారు. అలాగే పేదవారు కొనుక్కునే దానికికూడా లేకుండా చేయాలని మంత్రిగారినికోరుతున్నాను.

శ్రీ బి. శంకరయ్య:—అధ్యక్షా, ఈ ఆహార ధాన్యాలమీద పన్ను ఉండకూడదని మేము చెప్పడం లేదు. అది కేంద్ర ప్రభుత్వం చెప్పే విషయం.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—వాళ్ళు Inter State Sales Tax లేకుండా చేయమని కోరారు. ఆంధ్రనుంచి యితర ప్రాంతాలకు పోయేటప్పుడు దాని మీద వేయవద్దని వారు చెప్పారు.

శ్రీ బి. శంకరయ్య.—అందువల్ల యితర ప్రాంతాలకు పోయే వాటి మీద Tax లేకుండా చేయడము, మన ప్రాంతంలో మనం tax వేసుకోవడము అనేది, సరిగా చూచినట్లయితే కొనుక్కునే వాళ్ళ మీద ఈ పన్ను వేస్తున్నారు అన్నమాట. మన ప్రజలమీద పన్ను తగ్గించి, యితర ప్రాంతాలకు పోయే సరకులపై పన్ను వేయుట ఉచితము. పంటఎక్కడైతే పండుతున్నదో అక్కడేధరలు ఎక్కువగా ఉన్నాయి. ఈ మధ్య మన ముఖ్య మంత్రిగారు ఒక Statement ఇస్తూ, ఇతరుగు రాష్ట్రాలవారి

అల్లుళ్ల మాదిరిగా యున్నారు. మన మేమో ఈ విధముగా అవస్థ పడుతున్నాము అని అన్నారు. ఈ రోజున ఆహార ధాన్యాలు రైతుపేరుతోనే మార్కెట్టులోకివస్తే Seles Tax లేదు. కాని Purchase Tax ఉంది. ఇందువల్లరెండు ఎకరములున్న రైతు, వందఎకరములుఉన్న భూస్వామి Producer అవుతున్నాడు. వంద పుట్లు, unauthorised గా, గ్రామాల్లో కొని ఎగుమతి చేసుకొనేవాడు కూడ ప్రొడ్యూసరే అవుతున్నాడు. ఈ విధంగా గ్రామాలలో భూస్వాములు నూటికి తొంబది తొమ్మిది మంది డీలర్సు క్రింద రాకుండ, ప్రొడ్యూసర్స్ క్రిందనే ఉంటూ ఉన్నారు. ఈ విషయం , యిక్కడ ఎవరికీ తెలియనిది కాదు. ముఖ్యంగా మన బోర్డరు జిల్లా, ఆర్థిక మంత్రిగారు జిల్లా అయిన నెల్లూరు నుంచి ధాన్యం అంతాకూడ మదరాసు మార్కెట్టుకు పోతున్నది. పెద్ద పెద్ద మిల్లర్సు తమ స్వంత ఖాతా క్రింద గాక ఎవరో ఒక రైతు పేరుమీద ఎగుమతి చేస్తున్నారు. ఈ విధముగా ప్రభుత్వానికి రావలసిన పన్నులు రావడంలేదు. వీళ్లు కూడ ప్రభుత్వ దృష్టిలో రైతులే ! ఇందు వల్ల మార్కెట్టులో ఉండేటటు వంటి ధర, మామూలు చిన్న రైతులకు రావడం లేదు. ఒక పుట్టెడో, నాలుగు పుట్లో అమ్మే రైతు మదరాసుకు పోడు అట్లు పోవుటకు చిన్న రైతులకు స్థోమత లేదు. ఆ ఖర్చులు భరించలేడు. ఆ సరకును మార్కెట్టుకు తీసుకొని పోతే Purchase Tax ఉంది. అది ఇచ్చి తీరాలి. ఇతర రాష్ట్రాలకుపోతే ఉండదుగాని, మన రాష్ట్రంలో అయితే ఉంటుంది. ఈ విధంగా చిన్న రైతులు బాధ పడుతున్నారు వాళ్ళు మద్రాసుకు తీసుకొని పోయి అమ్మాలంటేకనీసం ముందు, నాలుగైదువేల రూపాయలైనా లంచం యిస్తేనే గాని తన సరకుని తీసుకొని పోలేడు. ఈ విధముగా ప్రభుత్వ చట్టమువల్ల, చిన్న చిన్న వ్యాపారస్థులు, చిన్న రైతులకు నష్టం కలుగుతుంది. ప్రభుత్వం ఈ Purchase Tax వేయడం వల్ల లంచగొండితనం ఎక్కువ అయిపోతోంది. ఇది ప్రభుత్వానికి తెలుసు. రైతు ఫలానామిల్లు ఒనరుకు అమ్ముతున్నాడన్న సంగతి ప్రభుత్వానికి తెలుసు. ఇవన్ని తెలిసికూడ వేసినటుమంటి పన్నును రాబట్టుకొన డానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకొనుట లేదు మన ప్రజల మీద పన్నులు తగ్గించాలంటే, ఈ సవరణను ఆమోదించమని కోరుతున్నాము.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:— ప్రస్తుత పరిస్థితులలో Sales Tax ను తీసివేయడానికి వీలు లేదు. దానివల్ల చాలా యిబ్బందులు ఉన్నాయి అందువల్లనే యిప్పుడేమి చేయలేకుండా ఉన్నాము. దాని Principles ఎలాగ ఉన్నా, ఆహార ధాన్యల మీద Sales Tax ఉండాలా లేదా అను సిద్ధాంతం ఎట్లా ఉన్నా, యిప్పుడు ఉండే పరిస్థితులలో ఒప్పుకోలేకుండా ఉన్నాము. ఇక నెల్లూరు జిల్లా నుంచి , మదరాసుకు పంపబడేటటువంటి, ఆహార పదార్థాల విషయంలో నేను కొంత శ్రద్ధ వహిస్తున్నాను. మాకు అటువంటి అధికారాలు లేకుండా ఉన్నాయి. అది Inter States Sales Tax అవుతుంది. కాని దానిని గురించి, నేను తప్పకుండా ఆలోచించి, తడ దగ్గర కొన్ని Check Posts పెట్టడానికి ప్రయత్నం చేస్తాను. అసలు రైతుగా ఉండే ఆయన, బియ్యం అమ్మేటప్పుడు, exemption యివ్వాలా, అక్కర లేదా, అవేదికూడ ఆలోచిస్తాము. న్యాయంగా చూస్తే బియ్యం చేయించి ఎగుమతి చేస్తున్నవాళ్ళు మిల్లర్సు. Paddy గా అమ్మేటప్పుడు ఎట్లాగా exemption ఉంటుంది. బియ్యం విషయంలోనే బాగా ఆలోచించవలసిన అవసరం ఉంది. అక్కడ evasion కావడం మాకెవరికి యిష్టం లేదు. నేను నాలుగైదు నెలలనుంచి, నెల్లూరు వెళ్లినప్పుడల్లా సేల్సు టాక్సు ఆఫీసరుతో , ఈ సంగతి చెబుతూనే ఉన్నాను. Legal గా ఏమి చేయాలో ఆలోచిస్తాము.

Mr. Speaker: The question is.
'Delete items 5 and 6'.
The motion was negatived

Sri Pillalamari Venkateswarlu: Sir, I demand a division Sir.
The house then divided
Ayes. 19; Noes· 40.
The motion was negatived.

Sri Pillalamarri Venkateswarlu: Sir, I beg to move:
"In item 9 for the entry 6' naye paise in the rupee' in column 3, the entry '3 naye paise in the rupee shall be substituted.'

Mr. Chairman : Motion moved.

శ్రీ కె. వెంకటరావు:—పసుపు మీద Commercial Tax తీసివేస్తున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అన్నిటి మీద తీసేస్తున్నారా ?

శ్రీ కె. వెంకటరావు:— Commercial Grops Tax తీసివేయవచ్చు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —అధ్యక్షా, తీసివేస్తారంటే మేము సవరణ with draw చేసుకొందాము అనుకొంటే, "అశ్వద్ధామ హతః , కుంజరః" అన్నట్లు అవుతుంది. ఈ రోజున పరిస్థితులు చాలా అధ్వాన్నం గా ఉన్నాయి. ధరలు లేక అల్లాడుతున్న పరిస్థితులలో, తగ్గించమని కోరుతున్నాను. మళ్లీ ధరలు ఎక్కువ అయితే పెంచుకోవచ్చు. అది మీ చేతులలో ఉన్న విషయమే ! అందు కోసము ఈ సంవత్సరానికి అయినా తగ్గించమని చెబుతున్నాను.

శ్రీ బి. శంకరయ్య :—ఈ విషయంలో ప్రభుత్వం Commercial Tax వేయదలచి కూడ Remission యివ్వడానికి సిద్ధపడింది. అట్లాంటప్పుడు ఈ విధముగా Sales Tax శ్రఘంగా వేయడము అనేది, దారుణమైన విషయము. అసలే అమ్మకం లేకుండా ఉండే సమయాల్లో దీని మీద ఫెసిలిటీ కల్గించ డానికి, సబ్సిడీ యివ్వడానికి ఆలోచించడానికి బదులుగా, సేల్సు లేకుండా ఉన్నప్పుడు సేల్సు టాక్సు వేయడం నిజంగా దారుణమైన విషయమే ! దీనిని, తొలగించడానికి, లేక రెమిషన్ యివ్వడానికి ఆలోచిస్తారని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు:—నేను విజయనగరంలో చదువుకొనేటప్పుడు, ఒకాయన" ఈ వేళ పాయంత్రం సాంఖ్యాయనం గురించి ఘోర ఉపన్యాసం చేయబడును"అని నోటీసు వ్రాశారు. అలాగే ఇంతకు ముందు మాట్లాడిన వారు రెండు ముక్కల్లోను "ఘోరం, దారుణం", అంటూ ఏదేదో చెప్పారు· ఎక్కడనుంచి వచ్చాయి ఈ మాటలు ? ఎవరికి ఘోరం ? ఎవరికి దారుణం ? అది కాకుండా ఎవరీ రైతులు ఎవరు పొలం వెళ్ళరు. నేనూ వెళ్ళను. ఎందుకు ఇలా బాధంతా ? పసుపుకు కొంచెం ధర రావాలంటే గౌరవ సభ్యులు ప్రచారం చేసి, కనీసం మన యిళ్లలోనైనా, face power లేకుండా పసుపు రాసుకొనేలా చేస్తే బాగుంటుంది.

The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1958

Mr. Speaker: The question is.

"In item 9 for the entry '6 naye paise in the rupee' in column 3, the entry '3 naye paise in the rupee' shall be substituted '

The motion was negatived.

Sri Pillalamarri Venkateswarlu · Sir, I beg to move.

'Delete item 10'.

Mr. Speaker· The question is·

·Delete item 1'

The motion was negatived

Mr. Speaker· The question is;

"That clause 8 stand part of the Bill.'

The motion was adopted.

Clause 8 was added to the Bill.

Clauses 9 and 10

Mr Speaker: The question is.

"That Clauses 9 and 10 stand part of the Bill."

The motion was adopted.

Clauses 9 and 10 were added to the Bill.'

New Clause 11

శ్రీ పి. సత్యనారాయణ:—అధ్యక్షా, కొత్తగా యింకో clause దీనికి చేర్చమని సవరణ ఇచ్చాము

I beg to move:

"Add the following as new clause 11;—

11. Small dealers whose turn-over is less than Rs. 25,000 are exempted for the purpose of assessment.'

రూ. 25,000—ల లోపు turn over ఉన్నవారిని complete గా exempt చేయమని కాదు నా ఉద్దేశం. ఇది వరకు Act pass చేసినపుడు ఏ విషయాలనైతే మేము గట్టిగా press చేశామో, యిప్పుడు కూడా అవే విషయాలను press చేస్తున్నాం. రూ. 10 వేల మొదలు రూ. 25 వేల వరకు turn over కలవారందరిని కూడా ఈ clause క్రింద treat చెయ్యాలని నా ఉద్దేశ్యం అమ్మకం accounts పెట్టవలసిన బాధ్యత వారి మీద పెట్టకూడదు. ఏదో ఒక స్లాబ్ రేటు ప్రిస్క్రైబు చేసి దానిని వసూలు చేయమని చెబుతున్నాము. ఈ వేళ తీసుకు వచ్చిన సవరణ బిల్లులో ఏ clauses లోను, ఎక్కడా దీనిని ఇరికించడానికి అవకాశం లేక పోవడం చేత , ఒక new clause గా చేర్చమని మాత్రం కోరుతున్నాను దీనిని సానుభూతితో ఆలోచించి, అంగీకరించమని కోరుతున్నాను.

Mr. Chairman : Motion moved.

శ్రీ బి శంకరయ్య:—అధ్యక్షా ! ఇప్పుడు చిన్న, చిన్నవారికి అనేక ఇబ్బందులు వస్తున్నందువల్ల ప్రభుత్వంకూడా ఎప్పటికప్పుడు Sympathetic గానే consider చేయవలసిన పరిస్థితులు కనపడు తున్నాయి. బెల్లం విషయం తీసుకొందాం. ప్రభుత్వానికి producers మీద పన్ను వేసే ఉద్దేశ్యం లేదన్నారు. కానీ ఎకరం, అరఎకరంలో పండేచెరుకుతో జాగరీ తయారుచేసే వారందరూ లెక్కలు పెట్టా లంటే ఎంత కష్టమో తెలుసునా ? అందువల్లనే ప్రభుత్వం stay order కూడా యివ్వ వలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా వారు లెఖలు పెట్ట వలసిన అవసరం లేదనికూడ court stay order ఇచ్చింది. వారు బెల్లం బజార్లకు తీసుకుపోయి అమ్మితే Sales Tax తీసుకోరాదని ప్రభుత్వ వుద్దేశ్యం అయినప్పటికీ కూడా Bill యిచ్చి పన్ను తీసుకొంటున్నారు. ఇది purchase Tax కావడం వల్ల దీనిని కూడా తీసుకోకూడదు. కాని యిప్పుడు ధాన్యం మాదిరే బిల్లు యివ్వకుండా పన్ను వసూలు చేస్తారన్న మాట. భేదం ఈ మాత్రమేనన్నమాట దేశంలో పన్నులు సక్రమంగా వసూళ్ళు కావాలంటే నూటికి 80% గా ఉండే పేద వ్యాపారస్థుల మీదకు పోవద్దు పన్నులు వసూలు చేయ గలిగితే, యిప్పుడు వచ్చే పన్నులకంటే ఎక్కువే వస్తాయి ధాన్యం విషయంలో కానీ, బెల్లం విషయంలో కానీ, మరే యితర వస్తువుల విషయంలో కాని రూ 25 వేల లోపల అమ్మే వారిపై పన్ను వేయాలంటే, ప్రభుత్వ యంత్రాంగానికి యింకా, ఎక్కువ ఖర్చు పెట్టడం , లంచగొండి తనం ఎక్కువ అవడం, దాని వల్ల వచ్చే tax మేరకు ఆదాయం రాకుండా పోవడం జరుగుతుంది వారి పేరు చెప్పి పెద్ద వాళ్ళు తెప్పించుకోవడం జరుగుతుంది పన్నులు సక్రమంగా వసూలు చేసికోవడానికి యిది మార్గం అవు తుందా ? అందువల్ల అది కూడ పూర్తిగా వద్దని చెప్పడం లేదు. సంవత్సరానికి యింతని చెప్పి, వారు లెక్కలు పెట్ట వలసిన అవసరం లేకుండా, ఒక Slab rate ఏర్పాటు చెయ్యాలి. మేము ప్రతిపాదించిన సవరణను ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ టి జాలయ్య — అధ్యక్షా ! ఎవరో, ఏ దోసవరణ పెట్టారు పన్ను అసలు తీసివేస్తే, తీసె య్యండి, లేక పోతే ఏదో రేటుపెడితే వర్తకుడు మరీ చెడిపోతాడు. సవరణలో ప్రతిపాదించినట్లు ఏదో ఒక rate fixe చెయ్యాలంటే , దానికి ఆధారం వుండాలి కదా ? ఎక్కువ వేస్తే వర్తకుడు బాధ పడతాడు, తక్కువైతే ప్రభుత్వానికి నష్టం వస్తుంది కనుక ఈ పద్ధతి ననుసరిస్తే వర్తకుడు మరీ చెడి పోతాడు. అందుచేత పన్ను తీసివేస్తే అసలే తీసెయ్యాలి, లేకపోతే యిప్పటి పద్ధతే కొనసాగివ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, యీ నాడు officers కు ఈ Act లో provide చేసిన అధికారాలు పూర్తిగా తగ్గించాలని మా అభిప్రాయం. ఈ నాడు Tax evasion కాని, లంచగొండితనం కాని లేదా రెండూగాని రద్దు చేయడం , వారి వల్ల సాధ్యం కాదని మాత్రం, నేడు ఆర్థిక మంత్రిగారు తెలియ చేస్తున్న దానిని గ్రహించాలి. రూ. 25 వేల లోపు turn-over వున్న వారికి ఈ సవరణ బిల్లు నష్టదాయకం గనుక , మేము ఈ సవరణను ప్రతి పాదించాము. ఎంత turn-over వుంటుందో దాని పైన మనం పన్ను వేసి, వసూలు చెయ్యడానికి Department కోసం ఎంత ఖర్చవుతుంది ? నేను ఒక్క జగ్గయ్యపేటలో కూర్చొని చూస్తే 7—8 మంది చిన్న ఉద్యోగులు, ఒక officer అక్కడ కూర్చొని వుంటారు. వారు చూస్తున్నప్పుడు ఏమి కని పిస్తుంది ? ఇవన్నీ జాగ్రత్తగా పరిశీలన చేయవలసిన విషయాలు.

The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1958.

Mr. Speaker in the Chair

మేము ప్రతిపాదించిన సవరణను త్రోసివేస్తే మాత్రం లాభంలేదు John Mathiah గార్కు Financial committee Report లో Tax exemption రూ 30 వేలవరకు వుండాలని వారు సూచించారు. మొన్న Lokanathan రూ. 25 వేల వరకు exempt చేస్తూ Slab rate ప్రవేశ పెట్టాలని సూచించారు. Hindu paper లాంటివి కూడా editorials వ్రాస్తూ రూ 25 వేలు మాత్రమే కాదు, రూ. 50 వేల వరకు exempt చేసినా నష్టం వుండదని స్పష్టం చేశారు. Madras లాంటి85% Sales Tax వసూలయ్యే రాష్ట్రంలోనే రూ 50 వేలపైన turn-over వున్న వారు సందర్భాలలోనే Sales tax వసూలు చేస్తున్నారు. రూ 25 వేల Turn-over వున్నవారు, Madras State లో నూటికి 65 మంది. అది Madras విషయం. ముందు statistics తయారు చేయించండని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికోసం Statistical Department ను కూడా ఏర్పాటుచేయవలసిన అవసరం వున్నదని మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇది చాలా చిన్న సవరణ దీనికి Sympatheitc consideration చూపిస్తారనిన్నీ, ఆమోదిస్తారనిన్నీ ఆశిస్తున్నాము

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—అధ్యక్షా, ఏదో Slab Rate వెయ్యాలని అడుగుతున్నారు. సవరణలలో వారందరిని complete గా exempt చేయమని కోరడం లేదు. చాలాసార్లు Assembly లో లోకనాథం కమిటీ, లోకనాథం కమిటీ అని వచ్చింది. లోకనాథం రిపోర్టు కోసం వ్రాశాము. అది వచ్చిన తరువాత చూద్దాం, ఆయనేదో ఈ విషయంపై చెప్పారని చెబుతున్నారు. ఈ slab క్రింద కొందరకు నష్టం వస్తుంది. రూ. 15 వేలు మొదలు రూ. 25 వేలవరకు వున్నవారు ఒకే slab లో వుంటారు. రూ. 15—16 వేల వారికి దాని వల్ల నష్టం వస్తుంది. రూ. 20 వేల వారికి లాభం వస్తుంది. అందువల్ల దీనిని దీర్ఘంగా examine చేయవలసివున్నది. మా statistical department తోను, commercial tax department తోను ఈ లోకనాథం రిపోర్టు విషయం కూడా ఆలోచించి పని చేస్తాము.

Mr. Speaker : The question is :

'Add the following as new clause 11:—

'11. Small dealers whose turn-over is less than Rs. 25,000 are exempted for the purpose of assessment.

The motion was negatived.

New Clause 12

Sri pillalamarri Venkateswarlu : Sir, I beg to move :

Add the following as new clause 12 :—

'12. Small dealers with turn-over less than Rs. 25,000 shall be allowed the option of paying at prescribed slab rates or actual tax.

Explanation : These dealers should maintain purchase accounts only.'

Mr. Speaker : Motion moved (Pause)

Mr. Speaker . The question is

"Add the following as new clause 12 :—

'12. Small dealers with turn- over less than Rs 25,000 shall be allowed the option of paying at prescribed slab rates or actual tax.

Explanation : These dealers should maintain purchase accounts only'

The motion was negatived

Clause 1

Mr. Speaker : The question is
'That clause 1 stand part of the Bill'
The motion was adopted.
Clause 1 was added to the Bill.

Mr. Speaker . The question is
'That the Preamble stand part af the Bill.'
The motion was adopted
The Preamble was added to the Bill.

Dr. B. Gopala Reddy Mr. Speaker, Sir, I beg to move.
'That the Andhra Pradesh General sales Tax(Amendment)Bill 1956 be passed into law.'

Mr. Speaker · Motion moved.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, సవరణలు ఏమీ, ఆమోదించకుండా, ఈ Bill చట్టం చెయ్యడం జరిగింది కనుక ఇక ముందైనా తమరు చేసినటువంటి సూచనలను జాగ్రత్తగా పరిశీలించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ Bill లో ప్రధానమైనటువంటి, administrative difficulties కొన్ని ఉన్నాయి. అనగా Administer చేస్తున్న వాళ్ళకు వస్తున్నటువంటి difficulties కాదు. Administration ద్వారా కలిగించేటటువంటి difficulties అన్నమాట. చట్టములోని కొన్ని పదములకు సరియైనటువంటి నిర్వచనం లేక పోవడంవల్ల, officers' guidence లేక పోవడంవల్ల ఇవన్నీ జరుగుతున్నాయి. అందువల్ల administration కు సంబంధించిన department ను, Sales Tax department ను, రెండుగా విభజించవలసిన అవసరం ఎంతైనా ఉంది ఒకటి Assessing authority, రెండవది, Inspecting authority ఈ విధంగా రెండు భాగాలు చేసినట్లైతే, ఈ Assessing authority స్థానికంగా ఉన్నటువంటి

dealers తో లాలోచి పడి, లంచాలు కాజెయ్యకుండా, వాళ్ల మీద ఇంకొక check ఉంచడానికి Inspecting authority కి వీలు ఉంటుంది. దీని విషయమై అనేక సంవత్సరాలనుంచి చర్చిస్తున్నప్పటికీ, ప్రభుత్వంగాని, వారి Departments గాని, ఈ విషయాన్ని serious గా ఆలోచించినట్లు కనపడడంలేదు. అంతే కాకుండా, Sales Tax Advisory Committee ఉందో లేదో, తెలియని పరిస్థితులు ఉన్నాయి. ఇప్పుడయినా సరే తప్పని సరిగా advisory committee ని ఏర్పాటు చెయ్యవలసిన అవసరం ఉంది రాష్ట్ర వ్యాప్తంగా మాత్రమే గాక, జిల్లాలలోకూడ కనీసం జిల్లాకు ఒకటో రెండో ఆ Rules ప్రకారం తప్పని సరిగా advisory committee లను ఏర్పాటు చెయ్యాలి దానిలో ముఖ్యంగా వ్యాపారస్తుల యొక్క, Political parties యొక్క సహకారం ఉంటేనే ఈ evasion అనేది లేకుండా పోతుంది లేక పోతే ఈ evasion యిలాగే ఉంటుంది

Sales Tax ఎంత ఎక్కువ వేసినప్పటికిని ఎంత ఆదాయం దానికి Proportionate గా పెరగడం లేదని చెప్పవలసి వస్తుంది evasion అధికంగా జరుగుతున్నది. దానిని check—up చెయ్యడానికి ఇప్పుడు ఉన్నటువంటి చట్టం ఏమాత్రం సరిపోదు. Public co—operation తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. వ్యాపారస్తులలో, Public లో ఎక్కువ విశ్వాసం ఉంచి తప్పని సరిగా దీనిని అమలు జరిపేటట్లుగా చూడాలి. Officer లు, జీతాలు తీసుకొన్నంత మాత్రాన వారివల్ల ఈ చట్టము సమగ్రంగా శక్తివంతంగా నిర్వహించబడుతుందని మాత్రం నేను అనుకోను. దానికి తప్పని సరిగా Public co—operation అవసరం ఉంటుంది. లేక పోతే ప్రజలు పన్నులు చెల్లిస్తూనే ఉంటారు. ఉద్యోగస్తులు లంచాలు తీసుకొని వ్యవహారం జరుపుతూనే ఉంటారు అందువల్ల ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మేము చేసినటువంటి సూచనలను జాగ్రత్తగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. ఈ సూచనలతో కూడుకొన్నటువంటి సమగ్రమైన చట్టాన్ని మళ్లీ తీసుకొస్తారని ఆశిస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, ఈ Bill లో ప్రధానంగా ఉన్నటువంటి ఉద్దేశ్యంఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం , finance commision వీరందరూ ఆలోచించి, "మేము వసూలు చేసి మీకు ఇస్తాములే మీరు మాత్రం తొందర పడవద్దు"అని అంటున్నారు

బంగారం విషయం వచ్చినప్పుడు, ఇప్పుడు మన మిత్రులు చెప్పినట్లు, మన రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు,పన్ను సమానంగాలేని కారణంగా వ్యాపారంపరొకవైపుకు పోతున్నదనే భయంలేకపోలేదు మినహాయింపు వచ్చినప్పుడు, సామాన్య ప్రజలు వాడుకునేటటువంటి కిరసనాయిలుకు exemption ఇవ్వమంటే, ఇవ్వకుండ, caltex company కి మాత్రం ఎంత exemption కోరితే అంత ఇవ్వడం జరిగింది Tax వసూలు చేసేటప్పుడు ప్రధానమైనటువంటి చిక్కు ఒకటేమిటంటే చిన్న వర్తకుడు షాపుకు వచ్చేటప్పటికి, వాళ్ళ ఇచ్చే లంచాలమై ఆధారపడి వ్యవహారం జరుగుతున్నది పెద్ద వాళ్ళు ఎగ గొట్టినప్పటికిని, వాళ్ళ పెద్దవాళ్ళు గనుక వాళ్లను ఎప్పటికైనా పట్టుకోవడానికి అవకాశంలేదు. గనుక, అసి పెద్ద మొత్తాలు కాబట్టి పట్టుకోవడానికి అవకాశం లేకుండ చేస్తున్నారు

అనేకమైన enquiryలు ఉన్నాయి. ప్రభుత్వం వీటిమీద ఎందుకు చర్యతీసుకోలేదో తెలియకుండా ఉంది. ఈ విషయాలన్నీ ప్రభుత్వానికి తెలుసును, అధికారులకు తెలుసును తెలిసినప్పుడువాటిని, ఎందుకు

ముట్టుకోరు? ఇది exceutive లో ఉన్నటువంటి లోపమా? లేక executive యొక్క అధికారాన్ని చెలాయించడానికి, తమ యొక్క మనుష్యులను సంతృప్తిపరచడానికి ఇలా చేస్తున్నారా? ఈ విషయం తేలేది కాదు. ఇది చూసుకొని అధికార్లు కూడ ఎక్కడైనా లంచమునకు అవకాశం దొరికితే, మిగిలినదానికి సీలు వేసుకొని వాళ్ల మీద case లేవదీసి పారేస్తూ ఉన్నారు. కనుక burden అంతా చిన్నవాళ్ల మీద పడుతున్నది. ఇప్పుడు ఒక్కొక్కచోట evasion లెక్కలు తీస్తున్నామని చెబుతున్నారు. ఆ evade చేసే వారిమీద ఎంతవరకు Tax వెయ్యగలిగారు? అధికార్లు ఈ విషయంలో ఏమిచర్య తీసుకున్నారు.

అధికార్లు ఎంత పెద్దవారైతే, అంత పెద్ద మొత్తం evasion కు అవకాశం ఇస్తూ ఉన్నారు.

ఈనాడు వచ్చినటువంటి బిల్లులో కొన్నింటి వస్తువులను కేంద్ర ప్రభుత్వం పన్ను వసూలు చేస్తుంది అన్నారు. వాళ్ళు ఏవిధంగా వసూలు చేస్తారు? మనకు ఏవిధంగా ఇస్తారు? ఈ procedure నాకేమీ అర్థం కావడం లేదు. బహుశః మంత్రిగారు చెబితే బాగుంటుంది

డాక్టర్ బి. గోపాలరెడ్డి:— Additional excise duty వసూలు చేస్తారు. అంతే కాని, వాళ్లకు Sales Tax వసూలు చేయడానికి అధికారం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అందువల్ల Additional excise duty వసూలు చేసి మనకు ఇస్తారని చెప్పారు. కాని దాని ఖర్చులు ఎవరు భరిస్తారో దీనిలో తేలలేదు. అది Central Government excise తోబాటుగా వసూలు చేస్తుందా? అలా వసూలు చేసినట్లైతే దానికి కావలసినటువంటి ఖర్చులు వాళ్ళు ఏలాగా తీసుకుంటారు.

ఇప్పుడు ఉన్నటువంటి staff కు, కేంద్ర ప్రభుత్వ staff గా నడపడం మొదలు పెట్టినట్లైతే, central staff కు ఎక్కువ జీతాలు వస్తాయి కాబట్టి, దాని ప్రక్కనే నిన్నటి వరకు పనిచేసిన మిగతా staff కు తక్కువ జీతం వస్తుంది. కావున దౌర్భాగ్య మనస్తత్వంతో లంచాలు తాకేసేటువంటి అవకాశం వస్తుంది కదా? సంతృప్తికరంగా జీతాలు ఇచ్చినట్లైతే ఆ పని వారు చెయ్యరు కదా! వాళ్ళకు సమానస్థాయిలో జీతాలు ఇస్తే చాలవరకు బాగుంటుంది.

Advisory committee వారు చేస్తున్నటువంటి పని ఏమీ కనబడడంలేదు. మొన్న consolidated bill తీసుకొని వచ్చినప్పుడు, మళ్లీ amendment తీసుకు వస్తూ ఉన్నారు. మళ్లీ ఏమి చెయ్యబోతున్నారో తెలియదు. Budget అయిపోయింది. Taxation ఏమీ లేదనుకొన్నాము. Budget చదివిన మరుసటి రోజునే, చేతులు ఆరకుండానే, Taxation కావాలన్న పరిస్థితులు తీసుకొని వస్తున్నాము. ఇది సరియైన విధానం కాదు. కనుక sales tax collections లో అధికార్లు ఎక్కడైనా పొరపాటు చేస్తే, ఆ పొరపాటు చేసింది చిన్నవాళ్లు కాదని మనవి చేస్తున్నాను. ఎంత high level కు పోతే అంత highest evasion జరుగుతున్నది దానిని దాచుకుంటున్నారు. అందు కోసం దానికి తగు చర్య తీసుకోవాలి.

ఈ బిల్లు యథాతథంగా అంగీకారం కాదేమోనని తలుస్తాను.

కనీసం కిరసనాయిలు మీద అయినా పన్ను రద్దు చేసే విషయం, executive order ద్వారా చెయ్యడానికి వీలు అవుతుందేమో ? సామాన్యుడు దీపం పెట్టుకున్నప్పుడు కొంచెం సేపు ప్రభుత్వాన్ని తలచుకుంటాడు. లేకపోతే అన్యాయంగా పన్ను వేసినారని తిడతాడు. దీపం పెట్టేటప్పుడు ప్రభుత్వాన్ని తిట్టకుండా చూచుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. జాలయ్య:—అధ్యక్షా, మన గోపాలకృష్ణయ్యగారు, తదితరులందరూ, అస్తమానం లంచం, లంచం, అంటూ ఉన్నారు. మనదగ్గర మసులుతున్న ఉద్యోగస్తులమీద ఆరాఅనడం భావ్యమేనా? లంచాలు ఇస్తాం తీసుకోమని పెద్దమనుష్యులు బయలు దేరబట్టి, ఈ లంచాలు బయలు దేరాయి అసలు ఈ లంచం ఉద్యోగస్తుల దగ్గర పుట్ట లేదనే నా అభిప్రాయం

అసలు sales tax నే తీసెయ్యమంటే ఎలాగ ? పోనీ, ఎకరానికి 25 రూపాయల చొప్పున పన్ను వసూలు చేస్తే, sales Tax తీసేయవచ్చు. గవర్నమెంటుకు నష్టం లేకుండా ఉంటుంది. అది మీరు ఒప్పకుంటే మంత్రివర్గం ఆలోచించడానికి సిద్ధంగా ఉంటుంది. Alternate గా ఏదీ, propose చెయ్యకుండా పన్ను తీసేయి, పన్ను తీసేయిమని చెబితేమన Administration కుంటు బడుతుంది. అయినా ఉద్యోగస్తులు మన దగ్గరే ఉన్నప్పుడు, వాళ్ల మీద అంత నీచంగా, ఎక్కువగా లంచగొండి అని మాట్లాడడం భావ్యం కాదు.

మిస్టర్ స్పీకర్:—వారికి అనడానికి హక్కు ఉంది. మీహక్కు మీకుఉంది. ఇదివిూకేమి సంబంధం?

శ్రీ టి. జాలయ్య:—కనుక ఈ Bill ను వెన్వెంటనే అంగీకరించమని కోరుతున్నాను.

డాక్టరు బి. గోపాలరెడ్డి:—అధ్యక్షా, మనకు ఈ aditional excise duty లో 99% మనకు ఇస్తారు. ఆవిషయములన్ని finance commission's recommendation లో ఉన్నవి. ఆ పుస్తకం గౌరవ సభ్యులందరికి పంచి పెట్టబడుతుంది. sales tax advisery Committee ని మరల re-constitute చేయబోతున్నారు. అందువల్ల అది సక్రమంగా జరుగ తుందని నేను ఆశిస్తున్నాను. ఇంతకుముందు అది కర్నూలులో ఉన్నది. వారియొక్క అనుభవం గూడ కావాలి కాబట్టి త్వరలోనే re-constitute చేయబడుతుంది.

వావిలాల గోపాలకృష్ణయ్యగారు caltex company విషయం ప్రస్తావించారు. వారికి చేసిన మెహర్బానీ ఏమీలేదు. కేంద్ర ప్రభుత్వం వారు ఇచ్చిన assuerences గాకుండా అందువల్ల మనకు వచ్చే నష్టం కూడా లేదు. calte company వారికి కొన్ని distributy companies ఉన్నవి. ఈ ఏజన్సీలవారు మరల ఏజన్సీలు అమ్మినప్పుడు సక్రమంగా టాక్సు 2%, 3% వస్తుంది. కాని calte కంపెనీ, బర్మాషెల్ కంపెనీకి అమ్మినప్పుడు దానిని sale క్రింద treate చేయ కూడదు. అదీ కాక కేంద్ర ప్రభుత్వంవారు వాల్తేరులో కోట్లకొలది ధనమును వెచ్చించకముందే caltex company వారు కొన్ని విషయములను అడిగినారు. "బొంబాయిలో బర్మా ఆయిల్ కంపెనీ దగ్గర మేము తీసుకొంటాము. వాల్తేరులో మేము దానికి మారుగా కెరోసిన్ వారికి ఇస్తుంటాము. ఇవి అన్ని మీరు సేల్సు క్రింద చూడరాదు"అని కేంద్ర ప్రభుత్వమును వారు అడిగినారు. ఆ విధంగా

కేంద్రం [illegible] అందువల్ల caltex వారు వాళ్లేరు వచ్చారు. అటువంటి సందర్భంలో ఆ point ను ఎత్తి ఇంకొక point మీద పన్ను విధిస్తే [illegible] వారికి చూపిన [illegible]. ఇది single point tax, multiple point tax కాదు. ఏదో ఒక point వద్ద పన్ను వేయాలనే [illegible] యంతో నేను అమెండ్మెంటు తెచ్చాము. ఆంధ్ర రాష్ట్రంలో పెద్ద పెద్ద [illegible] పరిశ్రమలు రావాలని కోరుతూ వారికి లేని పోని చిక్కులను కలిగించడం న్యాయం కాదు.

We want more people to come and start industries in Andhra Pradesh and thus provide employment to the people.

[illegible]నాయుడుగారు [illegible] మీద టాక్సు వేయలేదు అన్నారు. ఇది ఈ సంవత్సరమునకు సంబంధించినది కాదు. ఈ సంవత్సరమునకు సంబంధించిన revised estimates చూపినాము. ఇది గాక ఇంక రెండు bills మాత్రమే యున్నవి Entertainment tax, Urban Property Surcharge Bill ఉన్నవి. ఈ రెండు ప్యాసు చేస్తే ఇక వచ్చే సంవత్సరము టాక్సు లేకుండ చేస్తే [illegible] కనుక ఈ రెంటినిగూడ ఈ session లోనే ప్యాసు చేయవలెనని గౌరవసభ్యులందరిని కోరుచున్నాను

Mr. Speaker. The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1958 be passed into law".

The motion was adopted.

The House then adjourned till two of the clock on Friday, the 28th February, 1958.

